ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY








శనివారం 21 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 290 | Saturday 21 February 2026 | Vol.No 27 Issue No .290 | హైదరాబాద్ Hyderabad | పేజీలు: 12+12 | వెల: రూ.1.00 | PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA | www.visionandhra.in


# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఎఐ
- ఎఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 : గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు.



మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మిగతా2లో..

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

- వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి



వాషింగ్టన్,ఫిబ్రవరి 20 : అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు మిగతా2లో..

# బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

- పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
- వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
- హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 : ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శు మిగతా2లో..

# కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డకి అస్వస్థత

- హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు




హైదరాబాద్, ఫిబ్రవరి20 : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడు తుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. మిగతా2లో..

# స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

- ప్రభుత్వం పరిశీలిస్తోందన్న మంత్రి జూపల్లి




హైదరాబాద్,ఫిబ్రవరి20 : స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం మిగతా2లో..

# డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

- తెలంగాణ రైజింగ్'లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా టెక్నాలజీ
- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ స్ సామాన్యుడికి చేరువ చేయాలన్న తపన
- ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 : ఎఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్వేర్ గా




మాత్రమే కాకుండా... ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా మార్చుకుంటున్నామన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రణాళికలను న్యూఢిల్లీ భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా శుక్రవారం 'ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్; ఏఐ ఫర్ గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ క్లైమేట్ రెసిలియెన్స్' అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పౌర సేవలకు టెక్నాలజీని అనుసంధానం చేసి... ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే దూరాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషి మిగతా2లో..

# వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు

- డిపిఆర్‌వోలను ఆదేశించిన స్పెషల్ కమిషనర్



హైదరాబాద్,ఫిబ్రవరి 20 :జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డి.పి.ఆర్.ఓ.లను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్. ప్రియాంక ఆదేశించారు. శుక్రవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ పక్రియ విధి విధానాలపై డి.పి.ఆర్.ఓ.లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమె మిగతా2లో..

# హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్

- వాస్తవాలకు దగ్గరగా నిధుల కేటాయింపు
- అధికారంలోకి వచ్చి 800 రోజులైనా దిక్కులేదు
- ఎన్నికల ముందు రాసిచ్చిన బాండ్ పేపర్ల గతేమయ్యింది
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

సిద్దిపేట,ఫిబ్రవరి20 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి మిగతా2లో..



# జీవన్ రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి

- కాంగ్రెస్ అధిష్టానానికి జగ్గారెడ్డి వినతి

హైదరాబాద్,ఫిబ్రవరి 20 : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కష్ట కాలంలో పార్టీతో ఉన్న జీవన్ రెడ్డికి గౌరవం ఇచ్చే విధంగా పార్టీ హైకమాండ్ చొరవ తీసుకోవాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు.జగ్గారెడ్డి తాజాగా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు మీడియా ద్వారా తెలియజేస్తున్నా. జీవన్ రెడ్డికి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయారు. కాంగ్రెస్ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉన్నాడు. రాజకీయంగా జీవన్



రెడ్డికి ఎన్నో ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్‌తోనే ఉన్నారు. కష్ట కాలంలో పార్టీలో ఉన్న జీవన్ రెడ్డికి అవమానం జరగకుండా కాంగ్రెస్ పెద్దలు చొరవ చూపాలి. మిగతా2లో..

# ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

- ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు
- పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి
- దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి
- కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో మంత్రి తుమ్మల



కామారడ్డి,ఫిబ్రవరి 20 : తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖతో పాటు హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సింగిరెడ్డి బలరాం ఆరున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక మిగతా2లో..

# భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

- కంప్యూటింగ్ పరికరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన
- డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి
- స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు
- పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఎపి ప్రభుత్వం




న్యూఢిల్లీ,ఫిబ్రవరి20 : అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు.ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం మిగతా2లో..

## స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకుఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శు క్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెళి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్

దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా? అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బ్జడెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20 వేలు కోట్ల బ్జడెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు . వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత , చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా బ్జడెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## జీవన్ రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి

జీవన్ రెడ్డికి గౌరవం వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిని కోరుతున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో, జీవన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు శు క్రవారం ఉదయం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఫుడ్ పాయిజన్ అయిందని జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు వెల్లడించారు. నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.

## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డకి అస్వస్థత

కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వారం రోజుల్లో జిల్లాస్థాయి అక్రిడేషన్ కమిటీలు

మాట్లాడుతూ, జి.ఓ. నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పి.ఆర్.ఓ.లకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రీలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవుడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల పక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్ టీమ్ ప్రధాన కార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ పక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. తెలంగాణ మీడియా అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయాలని డి.పి.ఆర్.ఓ.లను ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో అక్రిడిటేషన్ జారీలో ఏమైన సమస్యలు ఉంటే స్పెషల్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు, సంబంధిత సిబ్బంది హాజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బంది లేవనెత్తన అంశాలపై మీడియా రిలేషన్ విభాగం అధికారులు డి.ఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు.

## ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని తప్పుబట్టారు ట్రంప్. క్లాసి÷డ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య పక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ ÷ళ్లలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.

## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

క్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

# డిజిటల్ గవర్నెన్స్ లో రోల్ మోడల్ గా తెలంగాణ

చేస్తున్నామన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం, ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్ఛేంజ్, భూ భారతి లాంటి విప్లవాత్మక సంస్కరణలు డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ బ్రాండ్ ను సుస్థిరం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక ఫలాలను కేవలం ఓ ప్రాంతానికో లేదా వర్గానికో పరిమితం చేయకుండా అందరికీ చేరువ చేసేలా 'ఏజెంటిక్ ఏఐ' వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. టెక్నాలజీని కేవలం గవర్నెన్స్ కు మాత్రమే పరిమితం చేయకుండా వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, సుస్థిర నగరాల అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, డిజాస్టర్ మేనేజ్ మెంట్ తదితర రంగాలకూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణా అవకాశాల గని.. అపారమైన టాలెంట్ పూల్ మా బలం అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణాలో ఏఐ పరిశోధలు, ఆవిష్కరణలకు ప్రభావశీలమైన టాలెంట్ పూల్ ఉందని తెలిపారు. ఏఐ సమ్మిట్ లో స్వీడన్ వాణిజ్య ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.కృత్రిమ మేధ వెల్లువ వల్ల ఎదురయ్యే సవాళ్లను, అది తీసుకువచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని మా ప్రభుత్వం ముందే సంసిద్ధమైంది. దానికి తగ్గట్టుగా సాఫ్ట్ వేర్ నిపుణుల నైపుణ్యాలు పెంచే కార్యక్రమాలు ప్రారంభించాం. ఇదిలావుంటే ఏఐ విస్తృతితో ఉద్యోగ విధుల్లో గణనీయమైన మార్పులు వస్తాయి. అందుకు అవసరమైన సన్నధను మొదలు పెట్టింది మా ప్రభుత్వమే.ఏఐ పరిశోధన కేంద్రాలు, అప్లికేషన్లు, సేవల వల్ల కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. యువత దీనిని అందిపుచ్చుకోవాలి.యువత, వృత్తి నిపుణులు మరింత సృజనాత్మక బాధ్యతలు చేపట్టేందుకు ఏఐ అపారమైన అవకాశాలను సృష్టిస్తుంది.స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ అనేది రెండేళ్లుగా మేం మంత్రంలా జపిస్తున్నాం.ప్రభుత్వ సేవలు, సంక్షేమ కార్యక్రమాల్లో ఏఐ వినియోగం వల్ల లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెరుగుతుంది. దుర్వినియోగానికి ద్వారాలను మూసివేస్తుంది.

ఇందుకు అవసరమైన అప్లికేషన్లను రూపొందించడం, నూతన ఆవిష్కరణలను చేపట్టేందుకు గ్లోబల్ టెక్ కంపెనీలు ముందుకు రావాలని అన్నారు. కృత్రిమ మేధ ఫలాలను ప్రజలందరి వద్దకు చేర్చేందుకు ప్రతి గ్రామానికి ఇంర్నెట్ కనెక్టివిటీని అందించే బృహత్తర యజ్ఞం ఇప్పటికే మొదలైంది. టీ-÷బైర్ ప్రతి గ్రామాన్ని ప్రపంచంతో కనెక్ట్ చేసేందుకు రెండేళ్లుగా శ్రమిస్తోంది. ఏఐ ఓ గేమ్ ఛేంజర్. దాన్ని మచ్చిక చేసుకోవాలి. మన నైపుణ్యాలకు పదును పెట్టుకుని దానిని నియంత్రణలోకి తెచ్చుకోవాలి.పెట్టుబడులకు తెలంగాణా స్వర్గధామం లాంటిది. కొత్తదనానికి రాష్ట్రం ఎప్పుడూ స్వాగతం పలుకుతూ ఉంటోంది.దీనికి అనుకూలమైన ఎకోసిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేశాం. నిరంతర విద్యుత్తు సరఫరా, స్థిరమైన విధానాలు అమలు చేస్తున్నాం అని వివరించారు.

# భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

నిర్వహిస్తున్న కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకు న్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో క్వాంటమ్ – ఏఐ రంగాల్లో నైపుణ్యాభి వృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదర్చుకుంది సర్కార్. ఏపీని క్వాంటమ్ – ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ – క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ – క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. క్వాంటమ్, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదర్చుకుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటమ్ ఎక్స్‌లెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ.ఏఐ – క్వాంటమ్ డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

# ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ పంట రైతుల కుటుంబాలను ఆర్థికంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉన్నదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగును చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రూ.456 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన ఫ్యాక్టరీ త్వరలో అందుబాటులోకి రానుందని మంత్రి చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పంట నాలుగు సంవత్సరాల్లో దిగుబడిని ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతరపంటల ద్వారా కూడా అధిక లాభాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టాలనుకునే రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ సౌకర్యాలను ప్రభుత్వం రాయితీ మీద అందిస్తుందని, రైతుకు ఎకరాకు రూ.51,000 సబ్సిడీ రూపంలో అందచేయడం జరుగుతున్నదని, అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను వినియోగించుకుని రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని మంత్రి సూచించారు. కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ పంట ద్వారా ఎకరానికి సంవత్సరానికి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని, మార్కెట్ సమస్యలు లేకుండా సాగు చేయగల పంట ఇదేనని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల మాదిరిగా కామారెడ్డి జిల్లా కూడా ఆయిల్ పామ్ సాగులో ముందంజలో నిలవాలని సూచించారు.

హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధి వరుణ్ మెహత మాట్లాడుతూ కంపెనీ తరపున సాగు, మార్కెటింగ్‌కు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. డ్రిప్ సౌకర్యానికి అదనంగా కంపెనీ ద్వారా రూ.5,000 ప్రోత్సాహకంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మదన్ మోహన్, ఉద్యాన శాఖ అదనపు డైరెక్టర్ సరోజిని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్, సర్పంచ్ శేకర్ తదితరులు పాల్గొన్నారు. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ప్రతినిధులు వి÷-లలెం యూజెన్, యోగేష్ మిశ్రా, విపుల్ పాటిల్, వరుణ్ మెహత, సుందర్ మహాజన్, రతీష్ మాత్యు, విజయ రంగస్వామి కూడా హాజరయ్యారు.

# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం

మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు



కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# గెలిచిన వారందరూ సమర్థులే..

**ఎమ్మెల్యేగా నేను మీ వెంటే ఉంటాను..**
**కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఇండిపెండెంట్ కౌన్సిలర్లకు ఎమ్మెల్యే హామీ**
**పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పని చేయండి..**
**నూతన కౌన్సిలర్లకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిశా నిర్దేశం..**
**బాధ్యతలు తీసుకున్న మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందెమోహన్..**
**బిఆర్ఎస్ తదితర కౌన్సిలర్లకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే శంకర్..**
**అంగరంగ వైభవంగా మున్సిపల్ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ కార్యక్రమం**





రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 20(విజన్ ఆంధ్ర): ప్రస్తుతం పార్టీ ఏదైనప్పటికీ గెలిచిన వారందరూ సమర్థులే.. పార్టీలకు అతీతంగా పనిచేయండి... యువకుల సంఖ్య ఎక్కువగా ఉంది.. మీ యువశక్తిని చాటండి.. ఎమ్మెల్యేగా నేను మీ వెన్నంటే ఉంటాను..షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపల్ కొత్త చైర్మన్ గా అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ గా అందెమోహన్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నూతన చైర్మన్, వైస్ చైర్మన్లతో పాటు కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి ఇండిపెండెంట్ పార్టీల కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్టీలు, నాయకులు వస్తుంటారు.. పోతుంటారు.. కానీ గెలిపించిన ప్రజలు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పనిచేసే తమదైన ముద్రవేయాలని అప్పుడే గెలిచినవారు సమర్థులు అవుతారని సూచించారు. బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలతో అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించే దిశగా బాధ్యతగా ఉండాలని హితవు చెప్పారు. కౌన్సిలర్లు అందరూ పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. గెలిచిన చైర్మన్ నుండి కౌన్సిలర్ దాకా అందరూ ప్రజలకు అణిగిమనిగి పని చేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా తాను నిరంతరం కౌన్సిలర్లకు అండగా ఉంటానని, పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తానని వెల్లడించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ విషయంలో కౌన్సిలర్లకు తన సహకారాన్ని అందిస్తాడని ఆయన స్పష్టం చేశారు. రెండు పార్టీల్లో యువకులే ఉన్నారని, సమర్థవంతంగా పనిచేసే షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది యువసత్తాను చాటాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

సీఎం మెచ్చారు.. అడిగింది ఇస్తారు..

మున్సిపాలిటీ ఎన్నికల్లో షాద్ నగర్ గెలిచిన సంగతి చెప్పగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సంతోషపడ్డారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. వెంటనే హెచ్ఎండిఏ కమిషనర్ తో మాట్లాడి షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఏం కావాలన్నా చేయాలని సూచించారని తెలిపారు. దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుందామని కౌన్సిలర్లకు వెల్లడించారు. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలు ఏవైనా ప్రజలు మాత్రం సమర్థులనే ఎన్నుకున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యామసుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, కాశీనాథ్ రెడ్డి, శివ శంకర్ గౌడ్, రఘునాయక్, మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితరులను ఆయన అభినందించారు. కౌన్సిలర్లు పాలన బాగుండేలా, అవినీతి రహితంగా పాలించాలని సూచించారు. అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎప్పుడు పనిచేసేందుకు సంసిద్ధులై ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. మున్సిపల్ కౌన్సిలర్లకు పాలకవర్గానికి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

అభినందనల సన్మానాల వెల్లువ : షాద్ నగర్ మున్సిపల్ కొత్త పాలకవర్గం కొలువుదీరిన వేళ వారికి అభినందనలు సన్మాన సత్కారాలు భారీ ఎత్తున జరిగాయి. ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి శివశంకర్ గౌడ్ రఘునాయక్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ ఇంకా పార్టీ క్యాడర్ పుర ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరై వారికి అభినందనలు తెలుపుతూ శాలువాలు పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. చైర్మన్ వైస్ చైర్మన్ తమ సతీమణులతో కలిసి బాధ్యతలు స్వీకరించారు. కౌన్సిలర్లు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కౌన్సిలర్లు తదితర పాలకవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టడంతో ఆనందం వెల్లివిరిసింది..

## చెట్లు పెంపకం పర్యావరణ పరిరక్షణ వాతావరణ కాలుష్య నిర్మూలన

**అనంతారం సర్పంచ్ కొర్స రమేష్**



జూలూరుపాడు ఫిబ్రవరి 21( విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల పరిధిలో అనంతరం గ్రామపంచాయతీ సర్పంచ్ గా నూతనంగా ఎన్నుకోబడ్డ కొర్సా రమేష్ పంచాయతీ అభివృద్ధిలో భాగంగా కొన్ని కొన్ని వినూత్న పనులు కు శ్రీకరం చుట్టారు. ఫిబ్రవరి 20 రోజు అనంతారం గ్రామ పంచాయతీ నర్సరీలో రాజమండ్రి పండ్ల మొక్కల నర్సరీ నుండి తెప్పించిన పండ్ల మొక్కల నారును పాలిథిన్ బ్యాగుల్లో ఎర్ర మట్టి నింపి నాటు పెట్టించే కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ కొర్సా రమేష్ మాట్లాడుతూ హరితహారం పథకం కింద పంచాయతీకి వచ్చే నిధులతో ఖర్చు చేస్తున్న భాగంలో అనవసరమైన చెట్లను పెంచే కంటే పండ్ల చెట్టును పెంచడంలో ఎంతో ఆనందం ఉంది అని మండలంలో మూగ జీవులైన కోతుల బెడద నుండి గ్రామాన్ని కాపాడుకోవడం వాతావరణ పరిరక్షణను కాపాడుకొన్న వాళ్ళము అవుతాము. అని అన్నారు. కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ శైలజ ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పార్టీ బాధ్యతలు ఒకవైపు బంధు సంబంధాలు ఒకవైపు

**సమయం వృధా చేయక పలు శుభకార్యం లో నూతన వధూవరులను ఆశీర్వదించిన , టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు**






జూలూరుపాడు ఫిబ్రవరి 21 విజన్ ఆంధ్ర జూలూరుపాడు మండల పరిధిలో ఉన్న పడమటి నరసాపురం ఫిబ్రవరి 19 రాత్రి టీ పీ సీ సీ జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు బంధువుల వివాహ వేడుకలో సందడి చేశారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన టీ పీ సీ సీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సమయపాలన లో భాగంగా కొత్తగూడెం క్లబ్ నందు వల్లాల.సతీష్ –లిఖిత దంపతుల కుమార్తె రక్షిత వెడ్స్ సంతోష్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వైరా నియోజకవర్గం, జూలూరుపాడు మండలం , పడమటనర్సాపురం గ్రామం నందు తెల్లబోయిన నాగేశ్వరరావు లక్ష్మి దంపతుల కుమారుడు వేణు వెడ్స్ నందిని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో తమ ఆత్మ బంధువులైన చిన్ననాటి స్నేహితులు వశిష్ట విద్యా మందిర్ ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసరావు, నర్సాపురం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు లేళ్ల గోపాల్ రెడ్డి ,గోసు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 21 నుంచి 24 వరకు వడగండ్ల వానలు..

**హెచ్చరించిన వాతావరణ శాఖ**



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ): రాష్ట్రంలో మూడ్రోజులపాటు పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశాలున్నట్టు వాతావరణ శాఖ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మారిన వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ నెల 21 నుంచి 24 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది. 22న ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లా ల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపింది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినా ఉరుములు, మెరుపులతో గాలివానలు బీభత్సం సృష్టించే అవకాశాలున్నట్టు తెలిపింది. హైదరాబాద్‌లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని, నె లాఖరు వరకు వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది.

# షాద్ నగర్ అభివృద్ధికీ కంకణబద్దుడనై పని చేస్తా

**మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం**
**పదవీ బాధ్యతలు చేపట్టిన చైర్మన్**
**బాధ్యతల స్వీకారణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, తదితర నేతలు**
**నిరంతర విద్యుత్ దీప కాంతులు అందించేలా తొలి సంతకం చేసిన చైర్మన్**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 20(విజన్ ఆంధ్ర): షాద్ నగర్ పట్టణ సర్వతోముఖాభివృద్ధికి కంకణబద్ధుడనై పనిచేస్తానని నూతన మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఆయన అత్యంత వైభవంగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన బస్వం గారికి స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన నేతలు ఆయనకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యుత్ దీపాలపై తొలి సంతకం

బాధ్యతలు చేపట్టిన వెంటనే బస్వం తన మార్కును చాటుకున్నారు. పట్టణమంతా నిరంతరం విద్యుత్ కాంతులతో వెలిగిపోయేలా, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫైలుపై ఆయన తొలి సంతకం చేశారు. ప్రజలకు కనీస అవసరాలను తీర్చడమే తన మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ, ఎమ్మెల్యే సహకారంతో షాద్ నగర్‌ను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని సైఫాబాద్ ప్రాంతంలో లంచం కేసు బహిర్గతం



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 20( విజన్ ఆంధ్ర ): రంగారెడ్డి DEO కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గుమ్మిడాల శ్రీధర్ ద్వారా రూ. 70,000/- లంచం డిమాండ్. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ & డైరెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ (జనరల్)గా పనిచేస్తున్న సంగీన ఫణిరాజ్‌పై ఆరోపణలు. 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించిన CBSE NOC సర్టిఫికేట్ దరఖాస్తు ప్రాసెస్ చేయడానికి లంచం డిమాండ్. రంగారెడ్డి ఐజూా కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గుమ్మిడాల శ్రీధర్ ద్వారా రూ. 70,000/- లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం.

ఫిర్యాదుదారుడి పాఠశాల దరఖాస్తును ఉన్నతాధికారులకు పంపేందుకు లంచం కోరిన అధికారులు.లంచం స్వీకరిస్తుండగా తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.పట్టుబడిన అధికారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినాజీదీ అధికారులు.

# ప్రయత్నమే విజయానికి మార్గం : పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): ప్రయత్నమే విజయానికి మార్గమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. తెలంగాణను క్రీడల హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీఎం కప్ - 2025-2026ను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియ ఆవరణలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అర్చేరీ క్రీడ పోటీలను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన 230 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ 'సీఎం కప్-2026' రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి గుర్తింపు తీసుకురావాలనన్నారు. క్రీడల ద్వారా క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని, గెలుపు మాత్రమే లక్ష్యం కాకుండా పాల్గొనడం కూడా ముఖ్యమని తెలిపారు. ఓటమికి భయపడకుండా నిరంతరం ప్రయత్నం చేయాలని అన్నారు. యువత, విద్యార్థులు ఇతర అసామాజిక కార్యకలాపాలకు దూరంగా ఉండి క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, అదేవిధంగా గ్రామీణ క్రీడలను బలోపేతం చేయడం, గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ క్రీడాలు ఉత్తమ చాంపియన్లను తయారు చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడా స్ఫూర్తితో పాల్గొని కష్టపడి ఉత్తమ ప్రతిభ కనబరచాలని పోలీస్ కమిషనర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా అధికారి సునీల్ కుమార్ రెడ్డి, ఆర్చరీ జిల్లా ప్రెసిడెంట్ సారంగపాణి, కార్యదర్శి పుట్టా శంకరయ్య, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి గోంగూర వెంకటేశ్వర్లు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి రామారావు, కోఆర్డినేటర్ ఆదర్శ్ కుమార్, జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ, ఇతర కోచ్ లు, తల్లితండ్రులు మరియు కోచ్ సాంబమూర్తి పాల్గొన్నారు.

## వెస్ట్ క్రాంతి కాలనీ కాల్చరల్ అసోసియేషన్ నూతన సభ్యుల ఎన్నిక

**సన్మానించిన మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి**



బోడుప్పల్,ఫిబ్రవరి 20(విజన్ ఆంధ్ర) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి వెస్ట్ క్రాంతి కాలనీ కాల్చరల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులను మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన హరిశంకర్ రెడ్డి కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ కీలక పాత్ర పోషించాలని, ప్రజల సమస్యలను సమిష్టిగా పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు. కాలనీ ఐక్యత, సామాజిక కార్యక్రమాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు క్రిష్ణయ్య గౌడ్, మల్లారెడ్డి, నూతన అధ్యక్షుడు కోతోల్లా నర్సింహులు,ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, అశోక్ రెడ్డి, తిరుమలేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణ స్వామి, కార్య నిర్వాహక అధ్యక్షుడు శివరాజ్, హీరాలాల్ నాయక్, కోశాధికారి సురేందర్ రెడ్డి,కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, నివాసితులు పాల్గొన్నారు.

# పార్కిన్సన్ అవగాహన పెంచడం చాలా అవసరమ - డాక్టర్ రాజేష్ అలుగు


సంగారెడ్డి బ్యూరో,విజన్ ఆంధ్ర (20,ఫిబ్రవరి ): అరుదైన పిడిఎంఆర్‌సి కేసులు విజయవంతంగా హైదరాబాద్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ నందు నిర్వహించిన నట్లు డాక్టర్ రాజేష్ అలుగు తెలిపారు. శుక్రవారం నాడు ఐ ఎం ఏ హాల్ సంగారెడ్డి లో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ పార్కిన్సన్ వ్యాధి మెదడు వ్యాధి ఇది ప్రపంచంలో లక్షలాది మందిని ప్రభావితం చేస్తుందని ఈ వ్యాధి యువకుల్లో సంఖ్య పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వ్యాధి మెదడులో డోపోమియన్ అనే న్యూరోట్రాన్సింట్టర్ మెటర్ ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఇది శరీర చలనాలు నియంత్రించడంలో సహాయపడు తుందన్నారు. వ్యాధి లక్షణాలు విశ్రాంతి సమయంలో కనిపించడం షేకింగ్ గమనంలో మందగమనం గట్టిపడటం నడవడం కష్టం కావడం మాట్లాడడంలో చేతిరాతలు మార్పులు గమనించవచ్చు అన్నారు. అవగాహన పెంచడం చాలా అవసరమ ఈ వ్యాధి తో బాధపడుతున్న వారికి ప్రాథమిక దశలో మందుల తో నయం కావచ్చు పార్కిన్సన్ రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని ఈ పరిస్థితులలో అందుబాటులో ఉన్న చికిత్సల గురించి అవగాహన పెంచడం చాలా అవసరమని ముఖ్యంగా మందులు శస్త్ర చికిత్స లేదా డీబీఎస్ వంటి చికిత్సల ద్వారా పార్కిన్సన్ బాధిత బాధపడుతున్న వ్యక్తులకు మెరుగైన మరింత సంతృప్తికరమైన జీవితం గడపడానికి యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ నందు వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు.

## క్రొమటోగ్రఫీ పై 28న కార్యశాల



ఖమ్మం ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ): ఈనెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా క్రొమటోగ్రఫీ టెక్నిక్స్ పై స్థానిక ఎస్ ఆర్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఒక రోజు వర్క్ షాప్ నిర్వహిస్తున్న నేపథ్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా సంబంధిత వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు.రసాయన మిశ్రమాలు , విభజన,వాటి ప్రత్యేకతలు , తదితర తదితర అంశాలపై ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొంటారని వెల్లడించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్,ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,డా.సి.హెచ్ శ్రీ నివాస్, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.జి.వీరన్న, అధ్యాపకులు డా.చందా సుధాకర్,పి.రాంచందర్ రావు ,డా.మౌలానా కరీం, ఎం.డి.సలీంపాషా , సుజిత్ రెడ్డి,డా.ఉదయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న మంత్రి అడ్లూరి..



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20 (విజన్ ఆంధ్ర): సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురై సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జీవన్ రెడ్డి అనారోగ్యం విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బుధవారం జగిత్యాల జిల్లా పర్యటనను వాయిదా వేసుకున్నారు. సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి జీవన్ రెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకాంక్షించారు

## సిఐ అంపయ్యను అభినందించిన ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ):

వన్ టౌన్ సిఐ అంబయ్యను ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సి.ఐ.) అంపయ్య జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యేనూ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సి.ఐ. అంపయ్యకు ఎమ్మెల్యే హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు న్యాయం మరియు భద్రత కల్పించడంలో మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో నిబద్ధతతో ముందుకు సాగాలని ఆశీర్వదిస్తూ, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్నిచర్ తరలిస్తున్న లారీని పట్టుకున్న అటవీశాఖ అధికారులు




జన్నారం, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర) : ఫర్నిచర్ తరలిస్తున్న లారీని అటవీశాఖ అధికారులు పట్టు కొని రేంజ్ కు తరలించినట్లు శుక్రవారం రోజున జ న్నారం డివిజన్ తాళ్లపేట రేంజ్ ఎఫ్ ఆర్ ఓ సుష్మా రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ గురువారం రాత్రి లారీలో అక్రమంగా ఫర్నిచర్ ను లక్షటిపేటకు తరలిస్తున్నారని వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు మండలంలోని తపాలపూర్ చెక్ పోస్ట్ వద్ద ఎఫ్ బిఓ జ్యోతి లారీని అడ్డుకొని ప రిశీలిస్తే అందులో ఫర్నిచర్ ఉందని తెలిపారు. పట్టుకున్న ఫర్నిచర్ ఉన్న లారీ తోపాటు లారీ డ్రైవర్ అందులో ఉన్నవారిని రేంజ్ తరలించి విచారిస్తున్న ట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ శంకర్, ఎఫ్ బిఓలు సాయి, కృష్ణమూర్తి, బేస్ క్యాంప్ సిబ్బంది వున్నారు.

## చిట్టిబోయినపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల తనఖీ చేసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): చిట్టిబోయినపల్లి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల తనఖీ చేశారు . పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అక్కడే విద్యార్థిని లతో కలిసి బోజనము చేశారు . అలాగే నాజ విద్యార్థిని లతో పరీక్షలు ఏ విధంగా వ్రాయడానికి మెలకువ లు చెప్పారు మరియు చదువుతున్న సమయంలో సబ్జెక్టు లో ప్రాబ్లమ్స్ వస్తే తమ తోటి విద్యార్థినులు గ్రూప్ డిస్కస్ చేసుకోవాలని సూచించారు అలాగే నిత్యం జీవితం లో సమస్యలు ఏ విధంగా ఎదుర్కోవడానికి ధైర్యం చెప్పారు

# రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం.. కుదేలైన తెలంగాణ రాష్ట్ర ఖజానా?

### రెవెన్యూ రాబడుల్లో భారీ పతనం
### 2025-26లో అంచనా 2.29 లక్షల కోట్లు
### జనవరినాటికి వచ్చింది 1.38 లక్షల కోట్లే
### అప్పుల ఊబిలో కూరుకుపోతున్న రాష్ట్రం
### కాగ్ జనవరి నివేదిక గణాంకాల్లో వెల్లడి



హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ): ఆర్థిక సంక్షోభం దిశగా పయనిస్తున్నదా? తెలంగాణ రాష్ట్ర ఖజానా కుదేలైందా? 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో వేసిన అంచనాలను అందుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందా? తాజా గణాంకాలను పరిశీలిస్తే అవును అనే సమాధానమే వస్తుంది. జనవరికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కాగ్‌కు సమర్పించిన నివేదిక రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కండ్లకు కడుతున్నది. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగియడానికి మరో 40 రోజుల సమయం కూడా లేని తరుణంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని నివేదిక స్పష్టం చేస్తున్నది. కొవిడ్ కాలం నాటి దారుణ గణాంకాలు నమోదవుతుండటం కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని నిపుణులు మండిపడుతున్నారు. మందగించిన ఆదాయ వృద్ధి, పెరిగిన ఆర్థిక లోటు, అప్పులపై మితిమీరి ఆధారపడటం తప్ప రెండేండ్లకు పైబడిన కాంగ్రెస్ పాలనలో సాధించిందేమిటని ప్రశ్నిస్తున్నారు.

వచ్చింది 60 శాతమే..

2025-26 బడ్జెట్ గణాంకాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.29 లక్షల కోట్ల మేర రెవెన్యూ రాబడులు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది.

కానీ.. కాగ్ లెక్కల ప్రకారం జనవరి నాటికి రూ.1.38 లక్షల కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇది అంచనాలో కేవలం 60.23%. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా రెండు నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఆర్థిక సంవత్సరంలో 85 శాతం కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వం సాధించిన ఆదాయం కేవలం 60 శాతమే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి 2023-24లో నమోదైన 63.2 శాతం కన్నా గణనీయంగా తగ్గడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన ప్రభావం కరోనా స్థాయిలో రాష్ట్ర ఖజానాపై పడిందని చెప్పడానికి కాగ్ నివేదికలే నిదర్శనం.

గత ఐదేండ్ల రెవెన్యూ రాబడులను పరిశీలిస్తే.. 2021-22 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే జనవరి నాటికి అత్యల్పంగా 55.80 శాతం ఖజానాకు చేరింది. ఆ ఏడాది కొవిడ్ ప్రభావంతో రాబడి తగ్గింది. ఆ తర్వాత కాంగ్రెస్ పాలనలోనే మళ్లీ రాబడులు పడిపోయాయి. 2024-25లో 55.96 శాతమే రాబడులు రాగా, ఈ ఏడాది 60.23 శాతం మాత్రమే వచ్చింది.

పడిపోయిన పన్ను ఆదాయం : ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర పన్ను రాబడి లక్ష్యం రూ.1.75 లక్షల కోట్లుగా ప్రభుత్వం పేర్కొన్నది. కానీ జనవరి నాటికి రూ.1.26 లక్షల కోట్లు మాత్రమే వచ్చినట్టు కాగ్ నివేదిక స్పష్టం చేస్తున్నది. ఇది అంచనాల్లో 72శాతం. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర సొంత పన్నుల రాబడి ఏటికేడు రాకెట్ వేగంతో వృద్ధి సాధించింది. 2021-22లో బడ్జెట్ అంచనాల్లో జనవరి నాటికి ట్యాక్స్ రెవెన్యూ 79.87 శాతం, అలాగే 2022-23లో 80.72 శాతం, 2023-24లో 72.42 శాతం వసూలైంది. కానీ కానీ కాంగ్రెస్ పాలనలో పన్నుల రాబడి తగ్గిపోతున్నది.

గడిచిన రెండేండ్ల గణాంకాలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. 2024-25లో 68.60 శాతం, 2025-26లో 72.04 శాతం మాత్రమే నమోదైందని కాగ్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

ఆదాయ వనరులు తీసికట్టు : కేసీఆర్ పాలనతో పోలిస్తే కాంగ్రెస్ రెండేండ్లపాలనలో ఆదాయ వనరుల పరిస్థితి రోజురోజుకూ తీసికట్టుగా మారింది. జనవరి నాటికి పన్నేతర ఆదాయం 24.87 శాతమే వచ్చింది.

కేంద్రం నుంచి అందే గ్రాంట్లు కూడా కేవలం 18.49 శాతం వద్దే నిలిచిపోయాయి. జీఎస్టీ ఆదాయం 73.15 శాతం వసూళ్లతో కొంత ఊరటనిచ్చింది.

ఎక్సైజ్ సుంకం 69 శాతం, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల ఆదాయం 64.68 శాతంతో లక్ష్యానికి ఆమడ దూరంలోనే ఉన్నాయి. ఇవన్నీ 2024-25 కంటే కొంచెం మెరుగ్గా కనిపిస్తున్నా.. కేసీఆర్ పాలనతో పోల్చితే వెనుకబడి ఉన్నాయని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రెవెన్యూ మిగులు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశించినప్పటికీ, అందుకు విరుద్ధంగా లోటు పెరిగిపోతున్నది. ప్రభుత్వం ఈ ఏడాది రూ.2,738 కోట్ల రెవెన్యూ మిగులు ఉంటుందని ఆశించగా, జనవరి నాటికి పరిస్థితి తారుమారై రూ. 10,566 కోట్ల లోటు నమోదైంది. మరోవైపు, రెవెన్యూ వ్యయం (జీతాలు, పెన్షన్లు, వడ్డీలు, సబ్సిడీలు) ఇప్పటికే రూ.1.48 లక్షల కోట్లకు (65.62 శాతం) చేరింది.

అపరిమితంగా అప్పులు: ఆదాయం రాబట్టలేక కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులపైనే ఆధారపడుతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పులపై నియంత్రణ పాటిస్తామని కాంగ్రెస్ నేత బీరాలు పలికారు. కానీ కాగ్ గణాంకాలను పరిశీలిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఏ స్థాయిలో అప్పులపై ఆధారపడిందో తెలుస్తుంది. నివేదిక ప్రకారం.. రాష్ట్రం ఇప్పటికే తన వార్షిక అప్పుల పరిమితిని మించిపోయింది. బడ్జెట్‌లో రూ.54,009 కోట్ల మేర అప్పులు చేస్తామని ప్రభుత్వం పేర్కొన్నది. కానీ జనవరి నాటికే రూ.69,148 కోట్ల మేర రుణాలు తీసుకున్నది. అంటే అంచనాకు మించి 128 శాతం చేరుకున్నది. దీంతో రాష్ట్ర ద్రవ్యలోటు రూ.69,148 కోట్లకు, ప్రాథమిక లోటు రూ.45,063 కోట్లకు పెరిగింది. పెరుగుతున్న వడ్డీ చెల్లింపులు, మందగించిన ఆదాయం, అదుపు తప్పుతున్న వ్యయాలను అరికట్టేందుకు తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే, తెలంగాణ దీర్ఘకాలిక రుణ సంక్షోభంలో చిక్కుకునే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## విద్యార్థులు చదువు తో పాటు క్రీడలలో కూడ రాణించాలి

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్





నల్లగొండ ఆర్ సి , ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): విద్యార్థులు చదువు తో పాటు క్రీడలలో రాణించాలని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం. నల్లగొండ లోని మేకల అభినవ స్టేడియంలోరాష్ట్ర స్థాయి కోకో పోటీలను ప్రారంభ కార్యక్రమంలో భాగంగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని (టార్చ్) వెలిగించి మ్యాచ్ ను ప్రారంభించారు అనంతరం శాంతి, సామరస్యానికి చిహ్నంగా పావురాలను ఎగురవేసి, రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలినారు . ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడల ద్వారా ఎంతో మంది మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తున్నారని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలులో రాణించాలి గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో ప్రతిభ గుర్తించి వారిని వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం సీఎం కప్పు నిర్వహిస్తుందని క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరత్వాన్ని కలిగిస్తాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జూనియర్ కోకో పోటీలు నిర్వహించడం 33 జిల్లాల క్రీడాకారులు కష్టపడి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ,గ్రామీణ స్థాయి నుంచి విద్యార్థులను గుర్తించి తోడ్పడదించడమే సి ఎం కప్ పోటీల ముఖ్య ఉద్దేశం అని అన్నారు. భవిష్యత్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులు ఇలాంటి పోటీల ద్వారానే తయారవుతారని ,క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. రాష్ట్రస్థాయి జూనియర్ బాలికలకు బాలురకు కోకో పోటీలను జిల్లాలో నిర్వహించడం గర్వంగా ఉందని జిల్లాలో క్రీడాకారులకు అవసరమైన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి అక్బర్ అలీ, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి,కార్పొరేటర్ ఖలీల్,ప్రజాప్రతినిధులు, క్రీడా శాఖ అధికారులు, కోచ్‌లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 20 ఫిబ్రవరి : సిద్దిపేట జిల్లా కేంద్రం లోగలశుక్రవారం సమీకృత జిల్లాకార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో ఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ ప్రక్రియ గూర్చి ఏంపిడిఓ లు, హౌసింగ్ ఏఈ, మున్సిపల్ కమిషనర్లతో జూమ్ సమావేశం ద్వారా జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..మండలాల్లో ఇందిరమ్మ గృహాలు ఎన్ని మంజూరు, ఎన్ని గ్రౌండింగ్, నిర్మాణంలో ఉన్నవి బేస్మెంట్, గోడలు, స్లాబ్, స్థాయిలలో ఎన్ని, నిర్మాణం మొదలు పెట్టి మధ్యలో పనులు ఆగినవి ఎన్ని, పే మెంట్ వివరాల గూర్చి ఆరా తీశారుమంజూరైన ప్రతిఇందిరమ్మ ఇళ్లు గ్రౌండింగ్ కావాలని మంజూరు అయినను కట్టుకొని వారితో చర్చించి ఎందుకుగల కారణాలనుతెలుసుకోవాలనిసుముఖంగా లేని అప్లికేషన్ డిలీట్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు.ఎంపిడిఓ, ఎంపీఓ ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామం వారిగా ఆయాస్థాయిలోఉన్ననిర్మాణాలను తరచూ పర్యవేక్షణ చేస్తూ గృహ నిర్మాణాలను పూర్తి చేయించాలని తెలిపారు. ఆయా స్థాయిలో పూర్తి కాగానే ఫోటో క్యాప్చర్ చెయ్యాలని గృహ నిర్మాణ శాఖఇంజనీరింగ్అధికారులను ఆదేశించారు. పే మెంట్ విషయంలో లబ్ధిదారులకుగలఅపోహలనుతొలగించాలనితప్పనిసరిగాప్రభుత్వంలబ్ధిదారులకు నిధులు వారి ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు.

ఈ సమీక్షలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పవన్ కుమార్, డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులతో సమీక్ష : జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 ( విజన్ ఆంధ్ర ) : వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఇప్పటివరకు నమోదైన కేసుల పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నామని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా వేగవంతంగా విచారణ పూర్తి చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు, ఆస్తి నేరాలు వంటి అంశాలపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రమాదాలను తగ్గించే దిశగా పని చేయాలన్నారు. అలాగే ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించాలని, నేరస్తులపై మాత్రం చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మానవతా దృక్పథంతో పని చేస్తూ, ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీస్ వ్యవస్థ ముందుకు సాగాలని తెలిపారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల సమయంలో పోలీస్ యంత్రాంగం ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను అభినందించారు. భవిష్యత్తులో కూడా అదే నిబద్ధత, క్రమశిక్షణతో టీమ్ వర్క్‌తో పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. చివరగా ప్రతి పోలీస్ అధికారి తన బాధ్యతను గుర్తించి, ప్రజల భద్రతే లక్ష్యంగా పని చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ పడవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్,పరిగి డీఎస్పీ శ్రీనివాస్, డిసిఆర్ బి డీఎస్పీ జానయ్య, ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్, సీఐ లు, ఆర్ఐ లు, ఎస్.ఐ లు, ఆర్ఎస్ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

**మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్**
**సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం**
**మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**
**మేడిపల్లి ప్రెస్ క్లబ్ డైరీ ఆవిష్కరించిన మల్కాజిగిరి ఎంపీ,మేడ్చల్ ఎమ్మెల్యే**



బోడుప్పల్,ఫిబ్రవరి20(విజన్ ఆంధ్ర): బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని వేదిన బాంక్వేట్ హల్ లో శుక్రవారం మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్ని 2026 డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారంలో లోకల్ జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని,నేడు సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంకా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డెమాను సుందర్,కోశాధికారి మరాఠి మల్లేష్,సలహదారులు కల్యారి ఎల్లయ్య,పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి,బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,మాజీ డిప్యూటి మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్,సీపీఎం మండల కార్యదర్శి సృజన,సీపీఐ మండల కార్యదర్శి రచ్చ కిషన్,మాజీ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి,మాజీ ఎంపిపీ బండారు శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి నర్సింగ్ రావు,కె వెంకటేష్ గౌడ్,మైనారిటీ అధ్యక్షుడు మదార్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, సీనియర్ సభ్యులు ననుబోతు రాము యాదవ్,దూడల విష్ణుగౌడ్, కోఆర్డినేటర్ రావు నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శులు చిన్నం మధు,దాసరి దయాకర్ రెడ్డి,నీరుడి అంజన్ కుమార్,కార్యవర్గ సభ్యులు చిన్నం గణేష్,భూష గణేష్,మరాటి మత్స్యగిరి,జక్కు భగీరద్ రెడ్డి,మోతె రఘు తిరుపతి రెడ్డి,జంగ నరేందర్ యాదవ్,బైరెడ్డి సందీప్ రెడ్డి,బి సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరిక



నిజాంబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20: జిల్లాలో నిబంధనలు పాటించని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం (పీసీపీఎన్డీటీ చట్టం) అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని స్కానింగ్ సెంటర్లకు రిజిస్ట్రేషన్ మరియు రీన్యువల్ ప్రక్రియను కచ్చితంగా నిబంధనల ప్రకారం అమలు చేయాలని సూచించారు. అవసరమైన ప్రమాణాలు, అర్హతలు ఉన్న కేంద్రాలకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. అన్ని స్కానింగ్ సెంటర్లు తమ వద్ద నిర్వహించే పరీక్షల వివరాలు, రికార్డులు, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేసి భద్రపరచాలని ఆదేశించారు. నిబంధనలు పాటించని కేంద్రాలకు రిజిస్ట్రేషన్ లేదా రీన్యువల్ మంజూరు చేయవద్దని తెలిపారు. అలాగే పీసీపీఎన్డీటీ చట్టంపై వైద్య సిబ్బంది, ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయడం ద్వారా లింగ నిర్ధారణ వంటి అక్రమ చర్యలను పూర్తిగా నివారించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ బస్వారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రాజశ్రీ, ప్రోగ్రాం అధికారులు సుప్రియ, శిఖర, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు అశ్విని, సమత, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్స ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన పారిశుధ్యం మెరుగుపరచండి

### 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అధికారులకు విజ్ఞప్తి




కొత్తగూడెం టౌన్ : కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లో పారిశుధ్య సమస్యలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో, వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. డివిజన్‌లో అపరిశుభ్రంగా పేరుకుపోయిన చెత్త, కాలువల సమస్యలు, దోమల పెరుగుదల వంటి అంశాలపై ఆమె అధికారులతో కలిసి పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహించడం, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలను తక్షణమే చేపట్టాలని కార్పొరేషన్ ఎస్సై మరియు మున్సిపల్ సిబ్బందికి సూచించారు. అలాగే డివిజన్‌లో కోతులు, వీధి కుక్కల సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా శానిటేషన్ ఎస్సై మినహాజ్ మరియు ఇతర అధికారులతో కలిసి నెహ్రూ బస్తి, లక్ష్మి టాకీస్ ఏరియా, నాగయ్య గడ్డ, నేతాజీ బస్తి, బర్మా క్యాంప్, రాజీవ్ గాంధీ కాలనీ ప్రాంతాలను సందర్శించారు. పారిశుధ్య అధికారి వీరభద్రాచారి, శానిటరీ జవాన్ ప్రభుదాస్, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు డివిజన్ నివాసులు కాంపల్లి దుర్గయ్య, డి. సత్యనారాయణ, టాటా మ్యాజిక్ సలీం, జి. వెంకన్న, సంపత్, యు. శ్రీను తదితరులు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యం మరియు శుభ్రమైన వాతావరణం కోసం తక్షణ చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ మునిగడప పద్మ హామీ ఇచ్చారు.

## దివ్యాంగులకు ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే - తెలుగు సంఘం వారి సేవలు అమోఘం



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ): తెలంగాణ అమెరికా తెలుగు సంఘం వారి సేవలు అమోఘం అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ అమెరికా తెలుగు సంఘం వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా ట్రై సైకిళ్ల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే లబ్ధిదారులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులు సమాజంలో సమాన అవకాశాలతో ముందుకు సాగేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవాభావంతో ముందుకు వచ్చి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని వారి సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ 57 వ డివిజన్ కార్పొరేటర్ ఎం.ప్రవీణ్ కుమార్, నాయకులు టాంకర కృష్ణయ్య యాదవ్, మైత్రి యాదయ్య, లీడర్ రఘు, ఎం.రాఘవేందర్ , తెలంగాణ అమెరికా తెలుగు సంఘం సేవా సంస్థ ప్రతినిధి ఎదిర ప్రమోద్ కుమార్ తో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దేశ ఆరోగ్య రంగానికి యూనిఫైడ్ ఏఐ ప్లాట్ ఫామ్

TAKE
Enabling Business Efficiencies

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్–2026 నేపథ్యంలో టేక్ సొల్యూషన్స్ లిమిటెడ్ సమగ్ర యూనిఫైడ్ ఏఐ ప్లాట్ ఫామ్ అభివృద్ధికి వ్యూహాత్మక ప్రణాళికను ప్రకటించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఆరోగ్య వ్యవస్థను ఆధునీకీకరించే లక్ష్యంతో రూపొందించిన ఈ వేదిక ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ ల్యాబ్ లు, క్లినికల్ ట్రయల్ సంస్థలు, క్లినిక్ లకు ఒకే డిజిటల్ మౌలిక వేదికగా పనిచేస్తూ ఏఐ పరిష్కారాలను సులభంగా వినియోగంలోకి తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దేశం 370 బిలియన్ డాలర్ల ఆరోగ్య రంగం, 197 బిలియన్ డాలర్ల ప్రివెంటివ్ హెల్త్ కేర్ అవకాశాలపై దృష్టి సారిస్తున్న వేళ 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే సమిట్ ప్రధాన భావాన్ని ఈ ప్లాట్ ఫామ్ ప్రతిబింబిస్తోందని చెప్పారు. ప్రతి పౌరుడికీ ఆధునిక సాంకేతికత ఫలితాలు అందేలా కంపెనీ దృష్టి పెట్టిందని తెలిపారు.

## జిల్లా స్థాయి పోటీల పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ): ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్ వక్తృత్వం వ్యాసరచన పెయింటింగ్, తదితర అంశాలపై ఈ నెల 25న కళాశాల ప్రాంగణంలో వివిధ కళాశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ సూరంపల్లి రాంబాబు తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. మొహ్మద్ జాకిరుల్లా వాల్ పోస్టరును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఫిజిక్స్ విభాగాధిపతి డా. పి. అనిత, అధ్యాపకులు పాల్గొన్నారు

## మునిసిపాలిటీల ప్రజలు ప్రాపర్టీ టాక్స్ బకాయిలు సత్వరమే చెల్లించాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా, ఫిబ్రవరి 20,(విజన్ ఆంధ్రా); మునిసిపాలిటీల ప్రజలందరూ తమ ప్రాపర్టీ టాక్స్ ను వెంటనే చెల్లించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిర్మల్, ఖానాపూర్, భైంసా మూడు మునిసిపాలిటీలలో ప్రాపర్టీ టాక్స్ బకాయిలు ఎక్కువగా పేరుకుపోయాయని ఆయన తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ బకాయిలు ఉన్న ప్రజలంతా విధిగా తమ పన్నులను చెల్లించాలని వివరించారు. ప్రాపర్టీ టాక్స్ వసూలు కొరకు మూడు మునిసిపాలిటీలలో సోమవారం నుంచి, నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ప్రజలు పన్నులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పన్నులు చెల్లించని వారికి నోటీసులు అందించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. పన్నుల చెల్లింపు ద్వారా, మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యపడుతుందని వివరించారు. కావున మూడు మునిసిపాలిటీల ప్రజలంతా ఈ విషయాన్ని గమనించి తమ బకాయి పన్నులను చెల్లించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఖమ్మం, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): ఖమ్మం నగరంలోని ఎస్ ఎస్ ఆర్ జె సి ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల 1993 –96 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం ఖమ్మం నగర సమీపంలోని సువర్ణపురం గ్రామం వద్ద ఉన్న సూర్య ఆగ్రో ఫార్మ్స్ లో ఘనంగా జరిగింది. వివిధ హోదాలలో ఉన్న పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల నాటి చదువుకున్న రోజులు, అనంతరం సమాజంలో ఎదిగిన తీరును గుర్తు చేసుకున్నారు. ఆటలు ఆడి పాటలు పాడి ఆనందంగా గడిపారు. సీనియర్ కామర్స్ లెక్చరర్ ఆంజనేయులు దంపతులను వారి ఇంటి వద్ద కలిసి శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థులుగా వివిధ హోదాలలో స్థిరపడిన చార్టెడ్ అకౌంటెంట్లు త్రినాధ్, సుధీర్, రమేష్, పాణి, సీనియర్ జర్నలిస్ట్ మైస పాపారావు, హరి కాశ్యప్, శ్రీ పాల్, రంగా, హమీద్, ఎన్నారై ప్రశాంతి, ఎలక్ట్రికల్ జే ఏ ఓ రజిని, రాధిక, పావని, మాధురి, చంద్రకళ, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పాత తాండ సర్పంచ్ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : రేవెల్లి మండలం పాత తాండ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ వా. శ్రీను, ఉప సర్పంచ్ సూర్య, ముగ్గురు వార్డు మెంబర్లు, గ్రామానికి చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు కేశంపేట సర్పంచ్ సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి నివాసం వద్ద ఏర్పాటు చేసిన చేరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పాత తాండ సర్పంచ్ మాట్లాడుతూ పాత తాండ గ్రామ అభివృద్ధికై, నేడు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి, నేడు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సురేష్ గౌడు, శ్రీను, ఉప సర్పంచ్ సూర్య, వార్డు మెంబర్లు జగపతి నాయక్, రాజేష్, మరియు నాయకులు శంకర్ నాయక్, బద్రి నాయక్, లచ్చునాయక్, పూర్వ నాయక్, బోడ్యా నాయక్, బిచ్చు నాయక్, సింహాద్రి, లక్ష్మణ్, మహేష్, రాజు, చందన్, రమ్య నాయక్, నాను, గణేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి స్ఫూర్తితో బహుజన రాజ్యం

**ధైర్యం , పట్టుదల, అలుపెరుగని పోరాటం శివాజీ నుండి నేర్చుకోవాలి**

**శివాజీని హత్య చేసిన పీష్వా లకు వ్యతిరేకంగా పోరాటం నడిపింది మహాత్మ పూలే- డాక్టర్ అంబేద్కర్**

**శివాజీ జయంతి సభలో మీడియాతో బీఎస్పీ నేత రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్**





రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 20(విజన్ ఆంధ్ర): షాద్నగర్ నియోజకవర్గం లో చత్రపతి శివాజీ 396వ జయంతిని పురస్కరించుకొని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి, శివాజీని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ భారత దేశ గొప్ప బహుజన చక్రవర్తి అని, ఆయన నుండి బహుజనులు ధైర్యం, పట్టుదల, అలుపెరుగని పోరాటం నేర్చుకొని ,బహుజన ఉద్యమ నిర్మాణానికి ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు, శివాజీ సైన్యంలో బ్రాహ్మణ క్షత్రియ సైనికులకు బదులుగా, శూద్ర అతిసూద్ర, ముస్లిం సైనికులుగా నియమించినందునే పీష్వా బ్రాహ్మణ మనవాదులు ఆయనను హత్య చేశారని, అందుకు మను ధర్మ శాస్త్రమే కారణమని దుయ్యబట్టారు, అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ డిసెంబర్ 6 తారీఖున మను స్మృతి దహన కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు, శివాజీని హత్య చేసిన పీష్వాలకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే , డాక్టర్ అంబేద్కర్ పోరాటం చేశారని గుర్తు చేశారు, డాక్టర్ అంబేద్కర్ మానవహక్కుల పోరాటాన్ని ప్రారంభించే ముందు రాయగడలో ఉన్న శివాజీ సమాధిని సందర్శించరని, దీనికి చరిత్ర సాక్ష్యంగా నిలుస్తుంది అన్నారు. శివాజీ పోరాటానికి కొనసాగింపుగానే భారతదేశంలో బహుజన ఉద్యమం ప్రారంభమైందని, ఇప్పటికైనా బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అంబేద్కర్ – పూలే పోరాటాలలో స్ఫూర్తితో , కాన్షిరాం పని విధానంతో బహుజనులకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా జరుగుతున్న అన్యాయాలను అణచివేతలను అరికట్టడానికి బీఎస్పీని బలపరచాలన్నారు, ఈ కార్యక్రమంలో బిఎస్పి షాద్నగర్ అసెంబ్లీ కార్యదర్శి కొండేటి మహేందర్, షాద్నగర్ టౌన్ ప్రెసిడెంట్ నీరటి రాజు, నాయకులు కొండేటి శరత్ చమార్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి స్ఫూర్తితో బహుజన రాజ్యం

**ధైర్యం , పట్టుదల, అలుపెరుగని పోరాటం శివాజీ నుండి నేర్చుకోవాలి**

**శివాజీని హత్య చేసిన పీష్వా లకు వ్యతిరేకంగా పోరాటం నడిపింది మహాత్మ పూలే- డాక్టర్ అంబేద్కర్**

**శివాజీ జయంతి సభలో మీడియాతో బీఎస్పీ నేత రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్**



రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 20(విజన్ ఆంధ్ర): షాద్నగర్ నియోజకవర్గం లో చత్రపతి శివాజీ 396వ జయంతిని పురస్కరించుకొని బహుజన్ సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి, శివాజీని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ భారత దేశ గొప్ప బహుజన చక్రవర్తి అని, ఆయన నుండి బహుజనులు ధైర్యం, పట్టుదల, అలుపెరుగని పోరాటం నేర్చుకొని ,బహుజన ఉద్యమ నిర్మాణానికి ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు, శివాజీ సైన్యంలో బ్రాహ్మణ క్షత్రియ సైనికులకు బదులుగా, శూద్ర అతిసూద్ర, ముస్లిం సైనికులుగా నియమించినందునే పీష్వా బ్రాహ్మణ మనవాదులు ఆయనను హత్య చేశారని, అందుకు మను ధర్మ శాస్త్రమే కారణమని దుయ్యబట్టారు, అందుకే బాబా సాహెబ్ అంబేద్కర్ డిసెంబర్ 6 తారీఖున మను స్మృతి దహన కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు, శివాజీని హత్య చేసిన పీష్వాలకు వ్యతిరేకంగా వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలే , డాక్టర్ అంబేద్కర్ పోరాటం చేశారని గుర్తు చేశారు, డాక్టర్ అంబేద్కర్ మానవహక్కుల పోరాటాన్ని ప్రారంభించే ముందు రాయగడ లో ఉన్న శివాజీ సమాధిని సందర్శించరని, దీనికి చరిత్ర సాక్ష్యంగా నిలుస్తుంది అన్నారు. శివాజీ పోరాటానికి కొనసాగింపుగానే భారతదేశంలో బహుజన ఉద్యమం ప్రారంభమైందని, ఇప్పటికైనా బహుజనులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అగ్రకుల ప్రజాస్వామ్యవాదులు, మేధావులు అంబేద్కర్ – పూలే పోరాటాలలో స్ఫూర్తితో , కాన్షిరాం పని విధానంతో బహుజనులకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా జరుగుతున్న అన్యాయాలను అణచివేతలను అరికట్టడానికి బీఎస్పీని బలపరచాలన్నారు, ఈ కార్యక్రమంలో బిఎస్పి షాద్నగర్ అసెంబ్లీ కార్యదర్శి కొండేటి మహేందర్, షాద్నగర్ టౌన్ ప్రెసిడెంట్ నీరటి రాజు, నాయకులు కొండేటి శరత్ చమార్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లతో సమావేశం






వెంకటాపురం (నూగూరు) ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలోని పాత్రా పురం పంచాయతీ రైతు వేదిక నందు శుక్రవారం సర్పంచ్ లకు,ఉప సర్పంచ్ లకు, వార్డు సభ్యుల కు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులకు,ఉపసర్పంచ్ లకు వార్డు సభ్యుల కు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లు అందరూ తమ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి అని, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు పరస్పర సహకారం తో గ్రామల అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని సూచించారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అయ్యాయి అని, అవి గ్రామ పంచాయతీల ఖాతాలో జమ చేయడం జరిగింది అని, అవి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే నే 16 వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని సెంట్రల్ గవర్నమెంట్ కండీషన్ పెట్టింది అని తెలిపారు. సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు డిజిటల్ కీ విషయం లో భాధ్యత పూర్తి గా మీదే అని , బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, వివిధ జిల్లా అధికారులు, తహశీల్దార్ వేణు గోపాల్,మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జిమ్మీ లాల్, ఇరిగేషన్ అధికారులు, పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో పరిశీలన

రాబోయే గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సంపత్ రావు శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గోదావరి తీర ప్రాంతంలో గతంలో నిర్మించిన రామచంద్రపురం పుష్కర ఘాట్ ను పరిశీలించారు. పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఎటు ఇబ్బందులు కలగకుండా వివిధ అభివృద్ధి అంచనాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు పుష్కర ఘాట్ చుట్టూ ప్రక్కల వివిధ సమస్యల పై విన్నవించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ కొప్పుల తిరుపతిరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి మున్సిపల్ అభివృద్ధికి సదా నేను అండగా ఉంటా కలెక్టర్ పి.ప్రావీణ్య

**- తనను కలిసిన సంగారెడ్డి మున్సిపల్ నూతన పాలకవర్గంతో కలెక్టర్ పి.ప్రావీణ్య హామీ**

**- టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి కలెక్టర్ ను కలిసిన సంగారెడ్డి నూతన పాలకవర్గ సభ్యులు**



విజన్ ఆంధ్ర బ్యూరో, సంగారెడ్డి. (20,ఫిబ్రవరి ): ఇటీవల నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఈరోజు శుక్రవారం సంగారెడ్డి కలెక్టర్ పి. ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా శుక్రవారం నాడు కలిశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఆమెను కలిసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన చైర్ పర్సన్, వైస్ చైర్పర్సన్, కౌన్సిలర్లకు ఆమె అభినందనలు తెలియజేశారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల ఇచ్చిన మాట మేరకు సంగారెడ్డి మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు మేం కట్టుబడి ఉన్నామని వారు కలెక్టర్ కు వివరించారు. టీ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల సూచనల మేరకు సంగారెడ్డి మున్సిపల్ సమగ్ర అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని వారు కలెక్టరుకు వివరించారు. మెరుగైన పారిశుద్ధం, ఇంటింటికి స్వచమైన తాగునీరు, ప్రతి గల్లీలో సిసి రోడ్లు, ఇలా అన్ని సదుపాయాలు కల్పిస్తామని వాళ్ళు వివరించారు. సంగారెడ్డి మున్సిపల్ పాలకవర్గంలో యువతీ యువకులు ఎక్కువగా ఉన్నారని, ఇది మున్సిపాలిటీకి చాలా ప్రయోజనం చేకూర్తుందని ఈ సందర్భంగా కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని పాలకవర్గానికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ షఫీ హఫిజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంగుల రవి, కూన సంతోశ్, కౌన్సిలర్లు శ్రీకాంత్, ప్రశాంత్ రెడ్డి, రవి నాయక్, గుర్రం ఝాన్సీ, మోతే శ్యామ్, వీణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పూల మొక్క అందించి స్వాగతం పలికిన కలెక్టర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచ మర్రి లో శుక్రవారం ఆయిల్ ఫాం ప్లాంటేషన్ ప్రోగ్రామ్ లో భాగంగ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు పూల మొక్క అందించి స్వాగతం పలికిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర. అనంతరం ఆయిల్ ఫాం మొక్కలు నాటారు.

## మర్రి ముత్యాల జిల్లా పరిషత్ పాఠశాల మధ్యాహ్న భోజన పథకం ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 20 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): కొమురవెల్లి మండలం మరిముస్యాల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించే మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, గుడ్డు, బెండకాయ కూర, సాంబారు లను పరిశీలిస్తూ సాంబారు నాణ్యతగా లేదని పప్పు బదులుగా ఏదో ఒక పిండి కూరలో వేసి సాంబార్ లా చేశారని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంబార్లో పప్పు ఉడకబెట్టి వేసి నాణ్యతగా చేయాలని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. విద్యార్థుల హాజరు ప్రకారం ఆహారపదార్థాలనుపర్యవేక్షణ చేస్తూ విద్యార్థులకు రుచికరంగా వండే విధంగా చర్యలుతీసుకోవాలనిఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు భోజనం విషయంలో ఎలాంటి కోత లేకుండా చూసుకోవాలని విధుల్లో అసత్వం ప్రదర్శిస్తే కఠినచర్యలుతప్పవని ఆదేశించారు. అతకుముందు మరిముస్యాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అన్నం, గుడ్డు, టమాటా కూరను పరిశీలించారు. మెనూ ప్రకారం సాంబారు చెయ్యలేదని అడగ్గా వంట సిబ్బంది రాలేదని వేరొకరితో వంట చేయించి పెట్టమని రోజు మెను ప్రకారం తప్పనిసరిగా వంట చేసి విద్యార్థులకు పెడుతున్నామని ప్రిన్సిపల్ కలెక్టర్ కి తెలిపారు. ఇంకోసారి పర్యవేక్షణకు వస్తానని మెనూపాటించకుం టేయాక్షన్తీసుకుంటారని హెచ్చరించారు. ప్రాంగణంలోనిఅంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని పెట్టాలని ఆకు కురలు వంటలో వాడాలని తెలిపారు. కిచెన్ గార్డెన్ పరిశీలిస్తూ తోటకూర, మెంతికూర లాంటి ఆకుకూరలు పెట్టి రోజు కూరల్లోవాడాలనిసూచించారు.


## సిపిఐలో చేరిన నారాయణరావుపేట ఎస్సీ కాలనీ సర్పంచ్ సరస్వతి

### కండువా కప్పి ఆహ్వానించిన కూనంనేని



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ) : పాల్వంచ మండల పరిధిలోని నారాయణరావుపేట ఎస్సీ కాలనీ నర్పంచ్ బండా సరస్వతి సిపిఐ పార్టీలో చేరారు. ఆమెకు ఎంఎల్ కూనంనేని సాంబశివరావు శుక్రవారం ఎర్రకండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇండిపెంటెంట్ అభ్యర్థిగా మొన్నటి గ్రామపంచాయితీ ఎన్నికల్లో 178 ఓట్ల మెజార్టీతో నర్పంచ్గా గెలిచిన సరస్వతి ఎంఎల్ కూనంనేని సాంబశివరావు సారథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితురాలై సిపిఐ చేరినట్లు తెలిపారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామ పంచాయితీ సమగ్రాభివృద్ధి సాధించాలంటే అది సిపిఐతోనే సాధ్యమని ఆమె అన్నారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో చేరిన సర్పంచ్ సరస్వతి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటు పడాలని, పంచాయితీలో ఉన్న ప్రతీ సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని సూచించారు. పాల్వంచ మండల సిపిఐ అనుబంధ రైతు సంఘం అధ్యక్షులు కొంగర అప్పారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికలో సిపిఐ నాయకులు వాసిరెడ్డి మురళీ, చలిగంటి శ్రీనివాస్, బొర్రా కేశవులు, రాంబాబుతో పాటు తదితరులున్నారు.

## పట్నం ఎమ్మెల్యేను కలిసిన జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారులు



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 ( విజన్ ఆంధ్ర ) : రంగారెడ్డి జిల్లా తెలంగాణా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రామా రావు, కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి వారి సంఘం సభ్యులతో కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, రంగారెడ్డి జిల్లా టీజీఓల డైరీ–2026 మరియు క్యాలెండర్ ను అందచేశారు. అనంతరం రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్లకు ఇంటి స్థలాల కోసం రంగారెడ్డి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్ల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సొసైటీ కి భూమిని కేటాయించాలని ఎమ్మెల్యేని అభ్యర్థించారు. అదేవిధంగా ఉద్యోగులకు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, వీలైనంత త్వరగా పరిష్కరించడానికి ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యేకు నివేదించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఇంటి స్థలాలు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో శాంతిశ్రీ, సైదమ్మ, జ్యోత్స్న, రాణి, పావని, మసూద్ అలీ, ఇంద్రసేనారెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ అజయ్ వీర్ రెడ్డి, తదితరులున్నారు.

## తెల్కపల్లి మండలం కార్వంగ గ్రామంలో నూతన సీసీ రోడ్ల శంకుస్థాపన , వాగుపై బ్రిడ్జి నిర్మాణం పై హామీ

### ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 20: తెలకపల్లి మండలం కారువంగా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం కై శంకుస్థాపన ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్వంగ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కలుగుతుందని అన్నారు. అనంతరం పులిజాల నుండి కార్వంగ గ్రామం మధ్య ఉన్న వాగు కారణంగా రైతులు మరియుగ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించిన ఎమ్మెల్యే త్వరలోనే ఆ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం ప్లాంటేషన్ పై రైతులకు అవగాహన కల్పించాలి

- ఆయిల్ ఫాం సాగుకు రైతులు ముందుకు రావాలి
- రైతులు ఈ పంటల సాగు తో లాభాలు పొంది ఆనందంగా జీవించాలి
- పచ్చని పొలాలతో కళకళలాడాలి


**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లాపాల్వంచ మండల కేంద్రంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పాల్వంచ శివారులో వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫాం మాస్ ప్లాంటేషన్ మొక్కలను హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా , వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు దానికోసం పోచారం శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ లతో కలసి మొక్కలు నాటారు. కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రైతు సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను కూడా సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ పథకం కింద ప్రభుత్వం సబ్సిడీలు అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆదాయం పెంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ మిల్ ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గెలలను కొనుగోలు చేసి, 14 రోజుల్లోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో అత్యధికంగా వంటనూనెల దిగుబడిని ఇచ్చే పంటలలో ఆయిల్ పామ్ ప్రధానమైనదని సంవత్సరానికి హెక్టారుకు 4 నుండి 6 మెట్రిక్ టన్నుల (ఎం టి) నూనె దిగుబడిని ఇచ్చే ఈ పంట, ప్రపంచ వంటనూనెల ఉత్పత్తిలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా




ప్రవేశపెట్టిన జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ (ఎన్ ఎం ఈ ఓ – ఓ పి) పథకాన్ని పురస్కరించుకుని, కేంద్ర వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సమన్వయంతో ఉద్యానశాఖ ద్వారా కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తోందన్నారు. ఈ క్రమంలో బహుళజాతి సంస్థ హిందుస్థాన్ అన్లెవర్ లిమిటెడ్ (హెచ్ యు ఎల్) కు జిల్లాలో ఆయిల్ పామ్ తోటల అభివృద్ధి బాధ్యతలు అప్పగించడం జరిగిందని, ఆయిల్ పామ్ చట్టం 1993 ద్వారా రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోబడినవి. జిల్లాకు కేటాయించిన కంపెనీ నర్సరీలను అభివృద్ధి చేసి రైతులకు నాణ్యమైన మొక్కలు సరఫరా చేయడంతో పాటు సాంకేతిక సలహాలు అందిస్తుంది. అదేవిధంగా జిల్లాలో పామాయిల్ మిల్‌ను ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైతుల వద్ద నుండి ఆయిల్ పామ్ గెలలను కొనుగోలు చేసి, 14 రోజులలోపే రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేయబడుతుంది. వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఎన్ ఎం ఈ ఓ – ఓ పి పథకం క్రింద ప్రభుత్వం మొదటి నాలుగు సంవత్సరాల కాలానికి ఎకరాకు గరిష్టంగా రూ. 50,918 వరకు (పథకం నిబంధనల ప్రకారం) రాయితీ అందిస్తుంది. ఈ రాయితీ మొక్కలు, ఎరువులు, అంతరపంటసాగు , సాగు పరికరాల ఏర్పాటు కోసం అందించబడుతుంది. మొక్కల కోసం రైతు తన వాటాగా ఒక్క మొక్కకు రూ. 20 చెల్లించవలసి ఉంటుంది. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) పరికరాల ఏర్పాటు కోసం కూడా పథకం మార్గదర్శకాల ప్రకారం రైతు వాటా చెల్లించాలి. యచ్ యు యల్ సంస్థ ప్రత్యేక పథకం కింద, యన్ యం ఇ ఒ – ఒపి పథకానికి అదనంగా రైతులను ప్రోత్సహించేందుకు ఎకరాకు రూ. 5,000/– ఒకేసారి డ్రిప్ ఇరిగేషన్ మద్దతు అందించబడుతుంది. ఈ మొత్తం నేరుగా డ్రిప్ ఇరిగేషన్ సంస్థకు చెల్లించబడుతుందనీ ఆయిల్ పామ్ సాగుకు దాదాపు అన్ని రకాల నేలలు అనుకూలం. అయితే నీటి వసతి తప్పనిసరి. నీరు నిల్వ ఉండని, అధిక సేంద్రియ పదార్థం కలిగి నీరు సులభంగా జొరబడే నేలలు ఉత్త మం. ఉదజని సూచిక (పి హెచ్ ) 6.5 నుండి 7.5 మధ్య ఉండడం అనుకూలమని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలను వివరించి, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వినియోగించుకొని ఆదాయం పెంచుకోవాలని ఈ కార్యక్రమాన్ని హిందుస్థాన్ యునిలివర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సందర్భంగా అత్యధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా అనేక ఉత్పత్తులు తయారు చేసే ప్రముఖ సంస్థ హిందూస్తాన్ యూనిలీవర్ లిమిటెడ్‌కు కామారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రైతులు ఆర్థికంగా బలపడేలా కంపెనీ పూర్తి సహకారం అందించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం అందించే పంటగా మారుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ మిషన్ వంటనూనెలు ఆయిల్ పామ్ పథకం ద్వారా అందిస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తారని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పాల్వంచ మండలంలో ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమైన నేలలు, నీటి వనరులు ఉన్నాయని పేర్కొన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని అన్నారు. జిల్లాలో బాధ్యతలు నిర్వహిస్తున్న హిందుస్థాన్ యునిలివర్ లిమిటెడ్ రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక సలహాలు అందించడంతో పాటు గెలల కొనుగోలులో పారదర్శకత పాటించాలని సూచించారు. ఆయిల్ ఫాం పై రైతులు మాట్లాడుతూ తమ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ మధుమోహన్, యం ఆర్ ఓ, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానంలో ముగ్గురు అవినీతి సిబ్బంది




భూపాలపల్లి జిల్లా 20 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానంలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు సిబ్బందిని రూ. 5 వేలు లంచము తీసుకున్నగా ఎసిబి అధికారులు పక్క సమాచారంతో వరంగల్ డిఎస్పి ఏసీబీ సాంబయ్య మరియు వారి సిబ్బందితో పట్టుకోవడం జరిగింది. వీరిలో పాలకుర్తి సాయిచరణ్ (స్టెనోగ్రాఫర్), పున్నం రజిత, కొమ్ము సునీత లను పట్టుకున్నారు. ఏ.సి.బి. డి.ఎస్.పి సాంబయ్య మాట్లాడుతూ. ఈరోజు డిస్టిక్ కోర్టులో జరిగినటువంటి ట్రాప్ వివరాలు భూపాలపల్లి జిల్లా గణపురం మండలం కరకపల్లి గ్రామానికి చెందిన రైతుకు శివారులోని 14 ఎకరాల రెండు గుంటల భూమి కలదు ఇట్టి భూమిపై ప్రక్కనున్న వ్యక్తి 1984లో సివిల్ దావా వేయడం జరిగింది. ఈ కేసు పళ్ళు దఫాలుగా కోర్టులో వాయిదాలు జరుగుతూ చిరకు భూపాలపల్లి కోర్టుకు రావడం జరిగింది గత మాసంలో జడ్జి గారు బాధితునికి అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగింది ఫిబ్రవరి 10వ తారీఖు రోజు కావాల్సిన చలానా కట్టి సర్టిఫైడ్ కాఫీ ఇవ్వమని అడిగినప్పుడు 20,000 ఇస్తేనే ఇస్తా అని అనడం జరిగింది దీనికి అతన అంత ఇవ్వలేను అనడంతో చివరకు ఐదు వేలకు ఒప్పందం కుదిర్చుకున్నారు. ఆ పైసలు కూడా ఇవ్వడానికి మనసు అంగీకరించక పోవడంతో మా ఏ.సి.బి అధికారులులకు రైతు అప్రోచ్ కావడంతో 5 వేల తీసుకువచ్చి సాయి చరణ్ చెప్పగా అక్కడ మా సిబ్బంది రజిత సునిత ఇచ్చి నీ సర్టిఫికెట్ తీసుకొని వెళ్ళమని చెప్పడంతో రజిత కు 5వేల ఇచ్చి సర్టిపై కాఫీ తీసుకోవడం జరిగింది. అనంతరం రజిత దగ్గర నుండి సునీత ఆ డబ్బులు తీసుకోవడం జరిగింది. ఆ డబ్బులు లంచం డబ్బులు అని వారికి పూర్తి నాలెడ్జి ఉన్నది. ఈ విషయంలో ఏ.సి.బి. డిఎస్పి సాంబయ్య తన సిబ్బందితో వచ్చి కోర్టులో రైడ్ చేసి వారిని పట్టుకోవడం జరిగిందని అన్నారు. వీరిని ముగ్గురిని రేపు వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని అన్నారు. పబ్లిక్ ని మేము ఒకటే కోరుతున్నాం ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు అడుగుతే మాకు తెలియజేయాలని అన్నారు.

# పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం మండల కార్యవర్గం ఎన్నిక అధ్యక్ష ప్రధానకార్యదర్శులుగా శివలింగు, అశోక్



జన్నారం, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర) : పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం మండల కార్యవరాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం రోజున జ న్నారం మండలకేంద్రంలోని పైడిపల్లి ఫంక్షన్ హాల్లో పురగిరి క్షత్రియ (పెరిక) జిల్లా కమిటీ సమక్షంలో మండల కులస్తులు మండల నూతన కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎంబ డి సత్యం, అధ్యక్షులుగా కానగంటి శివలింగు, ప్రధా నకార్యదర్శిగా గూడ అశోక్‌లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కాన గంటి శివలింగు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువతలో చైతన్యం కల్పిం చడం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సంఘం బలోపేతానికి అందరి సహకారం అవసరమని అన్నారు. పరస్పర ఐక్యతతో ముందుకు సాగితే మరింత పురోగతి సాధించవచ్చని సంఘ భవనం నిర్మాణం కొరకు గుంటనర తన సొంత భూమిని విరాళంగా ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంత రం గౌరవ అధ్యక్షులు ఎంబడి సత్యం మాట్లాడు తూ సంఘ పరంపరలను కాపాడుతూ కొత్త కమిటీ సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం జిల్లా అధ్యక్షులు బొడ్డు శంకర్, ప్రధాన కా ర్యదర్శి చుంచు రాజకిరణ్, బొడ్డు తిరుపతి, సంగా మనయ్య, చెల్లా విశ్వం, పయ్యావుల ముని, మం డల పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం ప్రజాప్రతిని ధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కులస్తులు పాల్గొ న్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రారంభం



ఖమ్మం, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): కామేపల్లి మండలం కొమ్మినేపల్లి – పండితాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కొమ్మినేపల్లి పండితాపురం భక్త జన బృందం వారి ఆధ్వర్యంలో ఈనెల 26వ తారీకు గురువారం నుండి 1/3/2026 ఆదివారం వరకు జరుగుతుందని, మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన వలసిందిగా మాజీ జడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయము వద్ద గురువారం నాడు సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మల్లికార్జునరావు, మద్దినేని రమేష్ బాబు, ధనియాకుల మాధవరావు ల తో కళ్యాణ మహోత్సవ గోడపత్రికను మల్లి బాబు యాదవ్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కొమ్మినేపల్లి పండితాపురం గ్రామంలో దాదాపు 200ల సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో శ్రీ రామలింగేశ్వర స్వామిని ప్రతిష్టించడం జరిగిందని, నాటినుండి ప్రతి ఏడాది మహాశివరాత్రి తదనంతరం తొమ్మిదో రోజు నుండి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, ఈ సందర్భంగా మహా తిరునాళ్ల( జాతర) నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి ఖమ్మం వరంగల్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు పాల్గొంటారని, తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామిని తలుచుకుని ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతంగా జరిగితీరుతుందని బత్తుల విశ్వాసంగా పేర్కొనటం జరుగుతుందని, కావున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు.

# జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ...

**భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి త్వరగా పూర్తి చెయ్యాలి...**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లాలో జగిత్యాల ఆర్డీవో కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్. జాతీయ రహదారి పనులకు సంబంధించిన అవార్డు కాపీలను రైతులకు త్వరగా ఇవ్వాలని, పెండింగ్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును శూన్యంగా పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని, మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేస్తూ అలాగే మ్యాపింగ్ లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా, తప్పు ఎంట్రీ లు జరగకుండా ప్రతి ఓటరు మ్యాప్ అయ్యేవిధంగా ప్రతి ఇంటినుండి ఖచ్చితమైన మరియు నిర్దిష్టమైన వివరాలు సేకరించేలా అన్ని స్థాయి ల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్, తహసీల్దార్ లు రామ్మోహన్, వరందన్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


# మార్చ్ 14 నుంచి పదవ తరగతి పరీక్షలు, నిర్వహణలో జాగ్రత్తలు తప్పనిసరి, డిఈఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 20 విద్యాశాఖ అధికారి (డిఇఓ) ఏ రమేష్ కుమార్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణలోచీఫ్సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంట్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను సజావుగా, పారదర్శకంగా మరియుఎలాంటిఅవాంఛనీయఘటనలుచోటుచేసుకోకుండా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలనిడిఇఓసూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ అధికారులతో పదో తరగతి పరీక్షల నిర్వహణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పరీక్షల నిర్వహణకు సంబంధించి పలు ముఖ్య అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రశ్నాపత్రాల రహస్యత మరియు భద్రత, సమయపాలన, సిబ్బంది బాధ్యతలు, పర్యవేక్షణ విధానాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, సరిపడా బెంచీలు, శుభ్రమైన మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వైద్య సదుపాయాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని హెచ్చరించారు. పరీక్షల గోప్యతను కాపాడటంలో చీఫ్ సూపరింటెండెంట్లు పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలు సమయానికి కేంద్రాలకు చేరేలా, సీల్స్ దెబ్బతినకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పరీక్షల సమయంలో నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, మాల్ ప్రాక్టీసులకు తావులేకుండా పర్యవేక్షణ బలపరచాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, మొబైల్ ఫోన్ల వినియోగంపై నియంత్రణ వంటిఅంశాలపైకూడాస్పష్టమైనమార్గదర్శకాలు జారీ చేశారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన ఈ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని డిఇఓ పిలుపునిచ్చారు. అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేసి, జిల్లా స్థాయిలో పదో తరగతి పరీక్షలు ఆదర్శవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, నాగర్ కర్నూల్ ఎంఈఓ భాస్కర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం అందని ద్రాక్ష కారాదు

## విజ్ఞాన్‘ లో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం




ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర) : ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కులు యథేచ్ఛగా ఉల్లంఘన కు లోనవుచున్న నేపథ్యంలో నేడు మనం ‘ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం‘ జరుపుకుంటున్నామని ప్రముఖ మానవ ప్రవర్తనా శాస్త్ర నిపుణులు డా. కుసుమ రమేష్ పేర్కొన్నారు. ఇల్లందు లోగల విజ్ఞాన్ విద్యాసంస్థలో శుక్ర వారం నిర్వహించిన సెమినార్ లో ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన ఆయన ప్రారంభ ఉపన్యాసంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానాన్ని అనుసరించి 2009 నుండి ప్రతీ ఫిబ్రవరి 20 న ఆయా దేశాలు సమాజంలో నెలకొన్న వైరుధ్యాలను రూపుమాపి తమ పౌరులందరికీ సమన్యాయం అందేవీలుగా వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆధునిక జీవన విధానానికి ఆటంకంగా నిలిచిన పేదరికం, నిరక్షరాస్యత, అణచివేత, జాతి.. కుల.. మత.. వర్గ.. లింగ విచక్షణ, ఆర్థిక..రాజకీయ.. సామాజిక అసమానతలు తొలగించి గౌరవప్రదమైన జీవితానికి భరోసా కల్గించే నిబద్ధతతో కూడిన సామాజిక అభివృద్ధి ‘ అనే 2026 వ సంవత్సరపు నినాదాన్ని అందిపుచ్చుకుని ఆదర్శవంతమగు సంఘాన్ని తీర్చిదిద్దే సుస్థితి కల్పించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కివక్కాణించారు. భారతదేశం లోని పరిస్థితులను విశ్లేషిస్తూ విద్యాసంస్థ కరెస్పాండెంట్ జి వి. నర్సయ్య కేంద్ర ప్రభుత్వ ‘సామాజిక న్యాయ సాధికారితా శాఖ ‘ వివిధ వర్గాల వారికి విద్యా ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు, ప్రోత్సహకాలు, ప్రత్యేక విద్యాలయాలు, విదేశీ విద్యకు ఆర్థిక సాయం, ఆరోగ్య రక్షణా మొదలైన పథకాలు అమలు చేస్తుండగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ రకాల పెన్షన్లు, ఉపాధిహామీ, సబ్సిడీ రుణాలు, ఋణమాఫీ, ఉచిత విద్యుత్, ప్రజాపంపిణీ వ్యవస్థ, ఎన్నికల హామీలమేరకు ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్న తీరును వివరిస్తూ ఇంకనూ సమాజం లో వేళ్ళూనుకున్నకున్న వివక్ష, కులతత్వం, ఆర్థిక అసమానతలు, అధికారిక అలసత్వం, సుదీర్ఘ న్యాయ ప్రక్రియ, అంతులేని అవినీతి, పాలనా వైఫల్యాలు, నిరక్షరాస్యత మరియు ప్రాంతీయ దురభిమానాలు లక్ష్య సాధన దిశలో అవరోధాలుగా నిలుస్తున్నా యని వివరించారు. ఈ అడ్డంకులు అధిగమించి, నాణ్యమైన విద్య, సంపూర్ణ ఆరోగ్యరక్షణ, సశాస్త్రీయ పాలనా విధానాలు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, ఉపాధికల్పనా అవకాశాలు, సామాజికన్యాయ ప్రక్రియ లో ప్రజల భాగస్వామ్యం తదితర అంశాల్లో దృష్టి సారించాలని వక్తలు పేర్కొంటూ సామాజిక న్యాయసాధన ఒక నిరంతర ప్రక్రియ అని, ఇది కేవలం ఒక అందని ద్రాక్షగా మిగిలిపోకుండా రాబోయే తరాలకు సామాజిక భద్రత కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం...

## - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రభుత్వం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సమాజంలోని ప్రజలు అందరు తమ సాంప్రదాయాలు, సంస్కృతులను కాపాడుకుంటూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఆయన ఆలోచనలు, బోధనలు గిరిజన జాతులకు అపారమైన స్ఫూర్తినిచ్చాయని, వారి బోధనలను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. చెడు అలవాట్లను విస్మరించి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఉన్నతమైన జీవన విధానాన్ని పెంపొందించుకోవడానికి మంచి సంస్కృతులు, సాంప్రదాయాలను కొనసాగించాలని తెలిపారు. వారి ఆలోచనలు, బోధనలు, గిరిజన జాతులకు, తెగలకు ఎంతో గొప్ప స్ఫూర్తిని అందించాయని అలాంటి మహనీయుల బాటలో సమాజంలో అందరు కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సాంప్రదాయ వేషధరణ ధరించి సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు చేసిన చిన్నారులను ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ జయంతిని పురస్కరించుకొని చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు,కళాకారుల పాటలు ప్రత్యేకంగా అలరించాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాజ గౌడ్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.రాజ్ కుమార్, జిల్లా అధికారులు, గిరిజన సంఘ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకం, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర):ఫిబ్రవరి 20 : గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. కల్వకుర్తి డివిజన్ పరిధిలోని 116 గ్రామాలకు చెందిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన రెండో విడత శిక్షణా తరగతులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రారంభించారు. ఈసందర్భంగా సంతోష్ మాట్లాడుతూ. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా ప్రభుత్వం మహిళా శక్తికి మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపారు. మహిళా సర్పంచులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో నిధులు, విధులను పారదర్శకంగా వినియోగిస్తూ సమగ్ర అభివృద్ధి దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ లోటుపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించేందుకు కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు.గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని, పారదర్శక పాలన ద్వారా రిజర్వేషన్లకు సార్థకత చేకూర్చాలని సూచించారు. గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను సమర్థవంతంగావినియోగిస్తూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలని, గ్రామంలో నెలకొని ఉన్న పరిస్థితులపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టిని కేంద్రీకరించాలని, ఆదాయం సమకూరితే ప్రజోపయోగ పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని కలెక్టర్ తెలిపారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచుల పై ఉందని కలెక్టర్ సూచించారు. రెండో విడతలో కల్వకుర్తి, ఊర్కొండ, వెల్దండ, చారకొండ, వంగూరు మండలాలకు చెందిన 116 మంది సర్పంచ్‌లకు ఐదు రోజులపాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అమరేందర్, డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్, డి.ఎల్.పి.ఓలు, ఎంపీడీవోలు, నూతన సర్పంచులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు ప్రజాస్వామ్య హక్కు ప్రశ్నించడం తప్పు కాదు, చట్ట దుర్వినియోగం తప్పు

## డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు

శేరిలింగంపల్లి.ఫిబ్రవరి 20: ( విచజన్ ఆంధ్ర ) ఈస్ట్ జోన్ డిప్యూటీ అదనపు డీసీపీ జే. నర్సయ్య సమాచార హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణాధారమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు పేర్కొన్నారు. అవినీతి రహిత పరిపాలన సాధనకు ఆర్‌టీఐ చట్టం సమర్థవంతమైన సాధనమని ఆయన అభిప్రాయపడ్డారు. పరిపాలనలో పారదర్శకత పెంపు, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం బలోపేతం, ప్రజా విశ్వాస స్థిరీకరణకు సమాచార హక్కు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థను ప్రశ్నించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని స్పష్టం చేశారు. ప్రశ్నించడం ప్రజాస్వామ్య బలానికి సూచిక అని, అయితే చట్ట దుర్వినియోగం వ్యవస్థకు హానికరమని హెచ్చరించారు. మంగళవారం నాడు బాగ్ అంబర్‌పేట్‌లోని భారత్ నగర్ కమ్యూనిటీ హాల్, హైదరాబాద్‌లో నిర్వహించిన ఆర్‌టీఐ రక్షక్ హ్యూమన్ రైట్స్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షుడు ఆరుకుల మహేందర్ గౌడ్ సభాధ్యక్షుడిగా వ్యవహరించారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఈస్ట్ జోన్ డిప్యూటీ అదనపు డీసీపీ జే. నర్సయ్య ప్రసంగిస్తూ, ప్రశ్నించడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని పేర్కొన్నారు. ఆర్‌టీఐ ద్వారా సమాచారం సేకరణ చట్టబద్ధ ప్రక్రియలో భాగమని తెలిపారు. అయితే చట్ట పరిమితులను అతిక్రమించే చర్యలు చట్టవిరుద్ధంగా పరిగణించబడతాయని స్పష్టం చేశారు. చట్టాన్ని సద్వినియోగం చేయడం పౌరుల బాధ్యత అని, ఆర్‌టీఐ కార్యకర్తలు ప్రజా సమస్యల



పరిష్కార దిశగా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సమర్థవంతమైన అమలుతో ఆర్‌టీఐ ప్రజా పరిపాలనలో సమతుల్యత, బాధ్యతాభావాన్ని పెంపొందించగలదని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గౌడ ఉద్యోగుల ప్రొఫెషనల్ అండ్ ఆఫిషియల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండి సాయన్న, సామాజిక కార్యకర్తలు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, సుదర్శన్, తారకేశ్వరి, వీరేందర్ గౌడ్, నవీన్ కుమార్, అనిల్ కుమార్, భాను ప్రసాద్, సత్యనారాయణ, నాగ జ్యోతి, అభిషేక్ గౌడ్, నవీన్ తదితరులు అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆర్‌టీఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. సంస్థ గత ఏడాది నిర్వహించిన సేవా కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించబడగా, భవిష్యత్ కార్యాచరణపై విస్తృత చర్చ జరిగింది. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.

# నాగర్ కర్నూల్ పట్టణ అభివృద్ధికి మరో అడుగు

## ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన, ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఫిబ్రవరి 20: నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 20 వా వార్డ్ లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి . మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులు (మన్నెనమ్మ)తో ముచ్చటించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహ సౌకర్యం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి కుటుంబం సొంత ఇంట్లో సంతోషంగా జీవించాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇల్లు అనేది కేవలం నివాస స్థలం మాత్రమే కాకుండా కుటుంబ అభివృద్ధికి పునాది అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కలల ఇల్లు నెరవేరినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర,మునిసిపల్ వైస్ చైర్మన్ బాదం రమేష్ ,కౌన్సిలర్ నిజాం ,పద్మమ్మ ,కాటగోని సునీత(హరీష్ గౌడ్),స్థానిక ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఎయిర్ ఫోర్స్‌లో వాయు సేన...

## అగ్ని వీరులుగా గొప్ప అవకాశాలు..

జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20 (విజన్ ఆంధ్ర): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయము ఆద్వర్యం లో తేదీ 20/02/2026 నాడు ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ , సైన్స్ కళాశాల , నలంద ప్రయివేట్ డిగ్రీ కళాశాల జగిత్యాల నందు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఎయిర్ ఫోర్స్ అగ్ని వీరుల ఉద్యోగ అవకాశాలపై అవగాహన కార్యక్రమంలో ఎయిర్ ఫోర్స్ అధికారి సందీప్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు 17 1/2 సంవత్సరాల వయస్సు కలిగి 21 సంవత్సరాల గరిష్ట పరిమితి వరకు అగ్ని వీరులుగా దరఖాస్తు చేసుకునేఅవకాశము ఉందని తెలిపారు. ఈ ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ ఆంధ్రప్రదేశ్‌లోని ఆచార్య నాగార్జున యూనివర్ సిటీలో తేదీ 09 మార్చ్ 2026 న మహిళా అబ్యర్థులకు తేదీ 15 మార్చ్2026న పురుష అబ్యర్థులకు నిర్వహిచడం జరుగుతుందని, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు అగ్ని వీరుల ప్రవేశ పరీక్ష, దేహ దారుఢ్య, పరీక్షలు పైనా, త్రివిధ దళాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులను అడిగిన సందేహాలకు సరైన సమాధానాలు ఇచ్చారు.జిల్లా ఉపాధి కల్పన అధికారి బి. సత్యమ్మ మాట్లాడుతూ ఇలాంటి అవకాశాలను యవత ఉపయోగించుకొని దేశదేవలో ముందువరుసలో ఉండాలని విద్యార్థిలకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఎన్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్



, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ అశోక్ , నలంద డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ నరేష్ పాల్గొని విద్యార్థులకు ఇది ఒక గొప్ప అవకాశం అని ఇలాంటి ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని తెలుపడం జరిగింది. ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ పి.రాజు, కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ చైర్మన్ కావద్దని సపోర్ట్ చేసిన ఎంపీ రఘు నందన్ రావు బీసీలంతా తగిన గుణపాఠం చెప్పాలి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర )ఫిబ్రవరి 20: ఒక బీసీ బిడ్డ అయిన నీలం మధు ముదిరాజ్ సతీమణి చైర్మన్ కావొద్దనే ఇస్నాపూర్ చైర్మన్ఎన్నికలోరఘునందన్ రావు టిఆర్ఎస్ కు ఓటు వేశారని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి నాయకులుసత్య నారాయణ, శ్రీశైలం ముదిరాజ్ అన్నారు.సిద్దిపేటప్రెస్క్లబ్లోనిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఒక బీసీ అయిన నీలం మధు ముదిరాజ్ సతీమణి కవిత చైర్మన్కాకుండాబిఆర్ఎస్కు ఓటు వేసినందుకు ఎంపీ రఘునందన్ రావు పై పోరాటం చేస్తామన్నారు. బీసీల ఓట్లతో ఎంపీ అయిన రఘునందన్ రావుకు వచ్చే ఎన్నికల్లో బీసీలు అంతా ఏకమై బుద్ధి చెబుతామన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు రాజు, రాములు,శ్రీనివాస్,కనకరాజు, కలిం పలువురు పాల్గొన్నారు.

# సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): నిరుపేదల సొంతింటి కల నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని, గతంలోనూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు ఇండ్లు మంజూరయ్యాయని నేడు రేవంత్ రెడ్డి సర్కార్ లోనే రూ. ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ నీరు పేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి మండలం చందాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న పుల్లరి నీలమ్మ నాగరాజు గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరై దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం కలలుగన్న మా కుటుంబానికి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి మాకు ఓ సొంత గూడును ఏర్పాటు చేసుకునేందుకు 5 లక్షల రూపాయలు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, వనపర్తి నిరుపేదల ఆశాజ్యోతి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డికి ప్రత్యేక



కృతజ్ఞతలు అంటూ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ ఆర్థిక స్తోమత సరిగా లేక ఇరుకు ఇళ్లల్లో ఉంటూ జీవనం గడిపామని, ఇక సొంత ఇంటి కల నెరవేరదు అనుకుని నిరాశ చెందిన మాకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి రూ.5 లక్షల రూపాయలు అందజేసిందని ఇలాంటి ప్రభుత్వం అధికారుల పాటు ప్రజలకు సేవలందించాలని వారు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్, అమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మండలం బోయి తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహణ

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ):బోరింగ్ తండాలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినవి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తండా వాసులు సంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి, సంప్రదాయ నృత్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. కలెక్టర్ చేతుల మీదుగా భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించబడగా అనంతరం అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. యువత చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత భవిష్యత్తు అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతమైన ఈ తండాలో విద్యావంతులు ఎదగడం ప్రశంసనీయమని, ఉన్నత విద్య సాధించిన వారిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందాలని సూచించారు. తమ తండాకు జిల్లా కలెక్టర్ పర్యటనపై తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డా. బన్సీ, డా. సునీంద్ర, డా. రామ్ నివాస్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఎస్సై నరేష్

## బైక్‌పై ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

## ప్రమాద స్థలంలో కదిలించిన దృశ్యం


## "శభాష్ పోలీస్" అంటూ ప్రజల ప్రశంసలు





వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వనపర్తి జిల్లా నర్సింగాయపల్లి డిగ్రీ కళాశాల సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం ఒక్కసారిగా ఉద్రిక్తత సృష్టించింది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఈ ఘటనలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడి రోడ్డుపైనే ప్రాణాల కోసం పోరాడుతున్న పరిస్థితి నెలకొంది. అదే సమయంలో గోపాల్పేట నుండి వనపర్తికి బైకుపై వస్తున్నా జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎస్సై నరేష్ ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. అంబులెన్స్ తక్షణం అందుబాటులో లేకపోవడంతో ఆలస్యం ప్రాణాంతకమవుతుందని గ్రహించిన ఆయన, ఎలాంటి సందేహం లేకుండా గాయపడిన బాధితుడిని తన బైక్‌పై స్వయంగా వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై నరేష్ చూపిన ఈ వేగవంతమైన మానవీయ స్పందన అక్కడ ఉన్న ప్రజలను కదిలించింది. ప్రాణాలను కాపాడేందుకు తీసుకున్న ఆ క్షణిక నిర్ణయంపై స్థానికులు "శభాష్ పోలీస్" అంటూ ప్రశంసలు కురిపించారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి .ఫిబ్రవరి 20 ( విజన్ ఆంధ్ర): కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బ్లాక్ లో ఎమ్మెల్యే SDF నిధులు రూ.10 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్య వైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, చిన్న చిన్న సమావేశాలు, సభలు , బర్త్ డే కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు, వీలుగా కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. కమ్యూనిటి హాల్ ను నాణ్యత ప్రమాణాల తో నిర్మించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, అన్ని హంగులతో సకల సౌకర్యాలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం ను త్వరిత గతిన చేపట్టి ప్రజలకు,కాలనీ వాసులకు అందుబాటులోకి తీసుకు రావాలని, ఆర్యవైశ్య సంఘం వాసుల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,ఏ చిన్న సమస్య వచ్చిన పరిష్కరిస్తానని అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తాననితెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హాఫీజ్పేట్ ఆర్యవైశ్య సంఘ సభ్యులు గంప సత్యనారాయణ గుప్తా పల్లెల వీరేశం గుప్తా కందికొండ యాదగిరి గుప్తా తడుపునూరు రవీందర్ గుప్తా వి ప్రభు గుప్తా సత్య ప్రకాష్ గుప్తా లింగమూర్తి గుప్తా గోపాల్ గుప్త బుస మల్లేశం గుప్తా కైలాస వెంకటేశం గుప్తా పల్లెల వెంకటేశం గుప్తా వెంకటేశం గుప్తా రాములు గుప్తా సుధాకర్ గుప్తా మరియు శేర్లింగంపల్లి మండలం నుంచి అధ్యక్షుడైన ధార లక్ష్మయ్య గుప్తా మరియు మాజీ అధ్యక్షుడు గోలి రాజుగుప్త జనరల్ సెక్రెటరీ పప్పు మల్లేష్ గుప్తా కోశాధికారి ఉప్పల భాస్కర్ గుప్త మరియు మా శెట్టి ప్రభాకర్ గుప్తా మారం వెంకట్ గుప్తా విశ్వేశ్వరరావు గుప్తా చిన్నం సత్యనారాయణ గుప్తా కిషోర్ కుమార్ గుప్తా ప్రవీణ్ కుమార్ గుప్తా సుధాకర్ గుప్తా కుమార్ గుప్తా వీరేశం గుప్తా వీరయ్య గుప్తా , ఆర్య వైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం పి ఆర్ ఓ జిమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పీఏసీ చైర్మన్




శేరిలింగంపల్లి. ఫిబ్రవరి 20: (విజన్ ఆంధ్ర): మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాదాపూర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్రీతీశీ జిమ్‌ను ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి డీసీసీ అధ్యక్షులకు శిక్షణా కార్యక్రమం

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): ఏఐసీసీ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులకు శనివారం నుండి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది.ఈ కార్యక్రమం సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా నియమితులైన డీసీసీ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు ఏఐసీసీ ఆధ్వర్యంలో పదిరోజులపాటు విస్తృత శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని హరిత రిసార్ట్స్ లో నేటి (శనివారం) నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులు, నగర అధ్యక్షులు ఈ శిక్షణలో పాల్గొనున్నట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అన్ని జిల్లాల అధ్యక్షులకు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలోని మహబూబ్నగర్ డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు శివసేనారెడ్డి, నారాయణపేట జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి. గద్వాల జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ పాల్గొంటున్నారు.

# అనుమానాస్పదంగా యువకుడి మృతి




చేవెళ్ల,ఫిబ్రవరి 20 ( విజన్ ఆంధ్ర): 35 ఏళ్ల యువకుడు అనుమానాస్పద మృతి ఘటన చేవెళ్ల పట్టణంలోని చంద్రారెడ్డి కాలనీలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామానికి చెందిన నారెగూడెం కృష్ణ చేవెళ్లలో కూలి పని చేస్తూ అక్కడే అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. గురువారం రాత్రి అతడు తన నివాసంలో మృతిచెంది కనిపించడంతో మృతుడి తల్లి అంజమ్మ పోలీసులకు ఫిర్యాదు చేయగా, తన కుమారుడి మరణంపై అనుమానం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం

## సర్పంచుల శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ జిల్లాలో గ్రామం సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకమని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఐదు రోజు శిక్షణ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ హాజరయ్యారు. చొప్పదండి, చిగురుమామిడి, గన్నేరువరం మండలాలకు చెందిన 50 మంది సర్పంచులకు ఇక్కడ ఈనెల 17 నుండి 21వ తేదీ వరకు శిక్షణ ఇస్తున్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ సర్పంచులు పంచాయతీరాజ్ చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ పథకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీ పనుల నిర్వహణ, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై ఈ శిక్షణలో అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్క సర్పంచ్ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తద్వారా తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని, సాంకేతిక అంశాల పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, సర్పంచులు పాల్గొన్నారు.

# వనపర్తి పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రణాళిక బద్ధంగా పనిచేసి పట్టణ ప్రజల మన్ననలు పొందుతాం





వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి): వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్ల పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రణాళిక బద్ధంగా పనిచేసే వనపర్తి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, వారానికి వార్డు సందర్శించి సమస్యల పరిష్కారానికి పాటుపడతామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పదవీ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీ చేపట్టారు. వనపర్తి ఇందిరాపార్క్ నుంచి భారీ ర్యాలీగా బయలుదేరి వివేకానంద చౌరస్తా పాలిటెక్నిక్ కళాశాల రాజీవ్ గాంధీ చౌరస్తా అంబేద్కర్ మీదుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గా మాధవి రమేష్, వైస్ చైర్మన్ గా మధుసూదన్ గౌడ్ తో పాటు మరో 20 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే సమక్షంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ మాధవి తన మొట్టమొదటి సంతకాన్ని మున్సిపల్ ఉద్యోగులకు అందించే అలవెన్స్ ఫైల్ పై, తాగునీటి సమస్యల పరిష్కారం ఫైల్ పై సంతకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్లలో నాలుగు రోడ్లు రెండు చెరువు చెరువు కట్టలపై రెవిట్మెంట్లు కట్టి మామూలు దొబ్బిన నాయకులు అదే అభివృద్ధి అనుకున్నారు. అభివృద్ధి అంటే గల్లీ నుంచి మొదలై మెయిన్ రోడ్డుకు చేరుకోవాలని వనపర్తి పట్టణంలోని ప్రతి గల్లీని సందర్శించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే 54 కోట్ల రూపాయలతో ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామని 50 కోట్లు వనపర్తి పట్టణానికి 20 కోట్లు పెబ్బేరు పట్టణానికి మంజూరు చేయించి పట్టణాన్ని అన్ని రంగాల్లో సుందరీకరణ తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వనపర్తి పట్టణానికి 2000 ఇందిరమ్మ ఇండ్లు, పెబ్బేరు పట్టడానికి 500 ఇందిరమ్మ ఇండ్లు అధికంగా మంజూరు చేయించి ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంత ఇంటి కల నెరవేరుస్తామన్నారు. గత పాలకుల లాగా పంచ కట్టుకుని సోకులకు పోయే రకం కాదని పని చేస్తూ ప్రజల మనలను పొందుతూ ముందుకెళతామన్నారు. గత రెండేళ్లుగా వనపర్తి నియోజకవర్గంలో సర్పంచుల బాధ్యతలు, ఎంపిటిసి బాధ్యతలు, కౌన్సిలర్ల బాధ్యతలు కూడా ఎమ్మెల్యేగా నేనే చూసుకున్నానని నేటి నుంచి ఎవరి బాధ్యతలు వారు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఎక్కడ ఎలాంటి తప్పులకు తావు లేకుండా మున్సిపల్ అభివృద్ధి కోసం పెద్ద జీతగాళ్లలా పనిచేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రతి వార్డు అభివృద్ధి చెందాలని అభివృద్ధి పనులకు నిధులు లేవనే మాట రాకుండా అవసరమైతే తననిధుల నుంచి కూడా ఖర్చు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. నేటి నుంచి అందరిపై గురుదరమైన బాధ్యతలు ఉన్నాయని వాటిని విస్మరించకుండా నిర్లక్ష్యం చేయకుండా అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఉపయోగించి పట్టణ ప్రజల మన్ననలు పొందుతామని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వ సుజాత గారు, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ గారు, వనపర్తి మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దలు మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వి టి జి సెట్ పరీక్షకు ఏర్పాట్లు అన్ని సిద్ధం – డిసిఓ లలిత కుమారి



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, (విజన్ ఆంధ్ర): ఈనెల 22 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న తెలంగాణ గురుకులాల ప్రవేశ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని అదిలాబాద్ జిల్లా గురుకులాల సమన్వయ అధికారిణి. ఎమ్. లలిత కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి గురుకులాలకు రాష్ట్రవ్యాప్తంగా ఐదవ తరగతి ఉమ్మడి పరీక్ష, 6, 7, 8, 9 తరగతులలో మిగిలిన సీట్లకు ప్రవేశ పరీక్షను ఈనెల 22 న ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నది. అదిలాబాద్ జిల్లాలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు ఉన్నాయనీ.. మొత్తం 4820 మంది బాలబాలికలు హాజరవుతు న్నారని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని.. పరీక్ష కేంద్రాలైన.. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల, సిఓఈ (బాలికలు) అదిలాబాద్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల బోథ్ (బాలికలు), సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఇచ్చోడ (బాలురు), సాంఘీక సంక్షేమ డిగ్రీ కళాశాల ఆదిలాబాద్ (మహిళలు) ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలురు ఆదిలాబాద్, బాలికలు ఇచ్చోడ, బాలురు ఇచ్చోడ , లాల్ టేకిడి ఉట్నూర్ ఏకలవ్య మోడల్ స్కూల్స్. నార్నూర్, ఉట్నూర్, ఇంద్రవెల్లి లలో మరియు మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల ఆదిలాబాద్ బాలికలు, జైనథ్ బాలురు లో.. ప్రవేశ పరీక్షలు నిర్వహించ బడతాయని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు సకాలంలో.. పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని, ఎం. లలిత కుమారి సూచించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 10.00 గంటల్లోపు చేరుకోవాలని వివరించారు. పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు, అభ్యర్థులు తమ వెంట, ప్రవేశ పరీక్ష హాల్ టికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజు ఫోటో, బ్లూ/బ్లాక్ బాయిల్ పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్, వాటర్ బాటిల్ తప్పనిసరిగా తీసుకురావాలని డిసిఓ సూచించారు. ఎలెక్ట్రానిక్ వస్తువులు, డిజిటల్ వాచీలు.. వంటివి అభ్యర్థుల వెంట అనుమతించబడవని గుర్తుంచుకోవాలనీ...
సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలల సంస్థ ఆదిలాబాద్ డి సి ఓ ఎం. లలిత కుమారి తెలిపారు.

# గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు

## జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): జిల్లాలోని గురుకుల పాఠశాలలలో నెలకొన్న సమస్యల పరిష్కారం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని తిర్యాణి మండలం చింతపల్లి గ్రామంలో గల గిరిజన సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రత అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందని తెలిపారు. వేసవికాలం సమీపిస్తున్నందున నీటి సమస్య లేకుండా నీటి లభ్యత ఉన్న ప్రాంతంలో బోర్ వెల్ ఏర్పాటు చేసే దిశగా గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వంట సమయంలో సిబ్బంది పరిశుభ్రత నిబంధనలను పాటించాలని తెలిపారు. డార్మెటరీ గదిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, డ్రైనేజీ వ్యవస్థ పకడ్బందీగా నిర్వహించాలని, మూత్రశాలలకు తలుపులు ఏర్పాటు చేయాలని, మురుగు కాలువల నిర్మాణాలకు అంచనా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. విధుల పట్ల సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసి మరోసారి ఆలస్యం కాకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులను మార్చాలని విద్యార్థులు కోరగా ప్రిన్సిపాల్ ను వెంటనే ఇతర ప్రాంతానికి డిప్యూటేషన్ పై పంపించి సీనియర్ ఉపాధ్యాయురాలు రమ్య కు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బాధ్యతలను అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యా బోధన తీరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లాలోని తిర్యాణి మండలం చింతపల్లి గ్రామంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు పట్టిక, ఆసుపత్రిలోని వార్డులు, మందుల నిల్వలు, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విదల పట్ల సమయపాలన పాటించాలని, ఆలస్యంగా వచ్చేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు అవసరమైన ఔషధ నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్యాహొహొబోధన తీరు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారి అంజయ్యను ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా అదనపు తరగతి గదులు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉర్జాపై డి ఆర్ డి ఏ సెర్ప్ డిపిఎం ఏపీఎం జిల్లా సమాఖ్య కార్యనిర్వహక సభ్యులకు రైతు ఊర్జా ఎన్జీవో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డిఆర్డిఏ సెర్ప్ డి ఆర్ డి ఓ మీటింగ్ సమావేశం హాల్లో గురువారశీ సెర్ప్ డిపిఎం ఏపీఎం స్ జిల్లా సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులకు రైతు ఊర్జా ఎన్జీవో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సుశీల్ కుమార్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి డిపిఎం ఎపిఎం జిల్లా సమాఖ్య కార్యానిర్వాహక సభ్యులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఊర్జా ఎన్జీవో డైరెక్టర్ సుశీల్ కుమార్ మాట్లాడుతూ.... ఆదిలాబాద్ జిల్లాలో పత్తి పంటలను పండిస్తున్న రైతులకు పంట వ్యర్థాలతో ఆదాయం పొందే సువర్ణ అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలాబాద్ జిల్లాలో నాలుగు లక్షల 50 వేల ఎకరాలలో పత్తి పంటను పండిస్తున్నారని. పత్తి పంట పూర్తి అయిన తర్వాత పంట చేనులో ఉన్నటువంటి పత్తి కట్టెలను తగలబడకుండా కాల్చకుండా ఉంటే ఆ పత్తి కట్టె సోయా కంది శనగ పొట్టుతో ప్రాసెసింగ్ యూనిట్ తో తయారు చేస్తే రైతులకు అటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఏడాది లక్షల ఎకరాలలో పత్తి కట్టెలను పీకి రైతులు చైన్లలో కాల్చేస్తే కార్బన్డయాక్సైడ్ గాలిలో కలిసి వాతావరణాన్ని కాలుష్యం చేస్తుందని వాటి వల్ల వచ్చే భావితరాలపై అనారోగ్య సమస్యలకు ఏర్పడే అవకాశం ఉందని అన్నారు. వాతావరణ కాలుష్యాన్ని కలుషితాన్ని నివారించడానికి రైతు ఊర్జా ఎన్జీవో సంస్థ కృషి చేస్తుందని అన్నారు. ప్రతి మండలంలో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని లేక ప్రైవేట్ భూమిని ఎంపిక చేస్తే ఆ మండలంలో ఉన్న రైతులకు వాటిపై అవగాహన కల్పిస్తే రైతులు నేరుగా పత్తి కట్టెలను గుర్తించిన స్థలంలో తీసుకొచ్చి డంపు చేస్తే ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో పంట వ్యర్థాలతో ప్రాసెసింగ్ యూనిట్ తో అధిక ఆదాయం వచ్చే ఉత్పత్తులను తయారీ చేస్తామని అన్నారు. మండల స్థాయిలో ఏపిఎం సీసీలు మండల సమాఖ్య గ్రామ సంఘాల అధ్యక్షుల వివోఏలతో సమావేశాలు ఏర్పాటు చేసి మండలములోని రైతులకు రైతు ఉర్జాపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో పి డి డి ఆర్ డి ఓ రాథోడ్ రవీందర్ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ స్వామి డిఆర్డిఏ అడిషనల్ డిఆర్డిఓ జాదవ్ గోవిందరావు డిపిఎం లు వెంకట సాయి ప్రసాద్ శేష రావు శోభారాణి మల్లేష్ వకుళా సుగంధ జ్ఞాను హేమలత, రమాకాంత్ జిల్లాలోని 18 మండల సమాఖ్యల ఏపీఎం మండల సమాఖ్య అధ్యక్షురాలు డిఆర్డిఏ కార్యాలయం ఏపీఎంలు కార్యాలయ సిబ్బంది జిల్లా సమాఖ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భూపతి చంద్ర స్మారక కథానికల బహుమతి ప్రదానోత్సవ సభ-26




హైదరాబాద్, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర) : తెలుగు కథానికాలలో రచయితలకు పరిశోధన, పరిశీలన ఉండాలని, అప్పుడు సరికొత్త కథలు వస్తాయని కేంద్ర సాహిత్య అకాడమీ, తెలుగు సలహా మండలి కన్వీనర్ ప్రొ.సి.మృణాళిని పేర్కొన్నారు. అబిడ్స్ బొగ్గులకుంటలో తెలంగాణ కళా సారస్వత పరిషత్ లో 'భూపతి చంద్ర' స్మారక కథానికల బహుమతి ప్రదానోత్సవ సభ-26 భూపతి చంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ ఎమ్.ఎల్.కాంతారావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథి సి.మృణాళిని మాట్లాడుతూ ఇప్పటికీ తెలుగు కథలలో ప్రమాణాలు కోల్పోకుండా ఉండడం గొప్ప విశేషం అన్నారు. విశిష్ట అతిథి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 'భూపతి చంద్ర' కథ పోటీలు నిర్వహించడం, విజేతలకు బహుమతులు అందజేయడం తెలుగు సాహిత్యంలో కొత్త అనవాయతీ చేరిందన్నారు. గౌరవ అతిథి ప్రముఖ రచయిత మహమ్మద్ ఖదీర్ బాబు మాట్లాడుతూ సమాజాన్ని మేల్కొలి పే కథలు మరింతగా రావాలన్నారు. ఆత్మీయ అతిథి సినీ దర్శకులు బి.నరసింగ రావు మాట్లాడుతూ రచయితల ఊహజనిత శక్తి కళలు, కథానికల సృష్టిలో ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. సి.ఎస్.రాంబాబు నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో కథానికల పోటీల విజేతలు ప్రథమ బహుమతి సుంకోజ దేవేంద్ర చారి(అంతర్ధానం)కి, ద్వితీయ బహుమతి పొత్తూరి సీతారామరాజు(పులి నెత్తుటి ముగ్గు)కు, తృతీయ బహుమతి పుప్పాల కృష్ణమూర్తి(కన్నీటి వసంతం), ప్రోత్సాహక పురస్కారాలను డా.ఎం.సుగుణరావు(ఒక కొడుకు తీర్పు), చొక్కర తాతారావు (ఇచ్చోటనే కద), మొయిద శ్రీనివాసరావు(అంబటి తట్ట), ఉయ్యూరు అనసూయ(రెండో కోణం), ఇంద్రగంటి మధుసూదనరావు (కర్టెన్)లకు ప్రదానం చేసి సన్మానంతో పాటు మెమెంటోల్లను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజారెడ్డి, బి.ఎస్.రాములు, వనపట్ల సుబ్బయ్య, అమరవాది నీరజ, గౌరిశంకర్, డా.కిషోర్, హకీమ్ రమేష్, విజయకుమార్, జి.విజయ, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, గరిపల్లి అశోక్ పాల్గొన్నారు. బిసిఎంటి ట్రస్ట్ సభ్యులు వేదకుమార్ వందన సమర్పణ చేసారు.

# ఐపీఆర్ అవగాహన కార్యక్రమం...



జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20 (విజన్ ఆంధ్ర): జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు మేధో సంపత్తి హక్కులు ( ఐ.పి.ఆర్) పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఐ – ఎమ్ ఎస్ ఎమ్ ఇ, హైదరాబాద్ యూసుఫ్‌గూడ వారు నిర్వహించగా, భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎమ్ ఎస్ ఎమ్ ఇ) అభివృద్ధి కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో అమలవుతున్న ఎమ్ ఎస్ ఎమ్ ఇ ఇన్నోవేటివ్ పథకం కింద నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఐ – ఎమ్.ఎస్.ఎమ్.ఇ కు చెందిన లోకేష్ ఐ.పి.ఆర్ పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు మరియు వ్యాపార ప్రాముఖ్యతపై శ్రీనివాన్, ఎ.ఓ ఎమ్.ఎఫ్.ఎమ్.ఎ వివరించారు. ఎమ్ ఎస్ ఎమ్ ఇ పథకాలపై మధుసూదన్, ఎఫ్.ఎల్.సి ప్రసంగించారు. మహిళా వ్యాపారవేత్తల కోసం ఎన్.ఐ – ఎమ్.ఎస్.ఎమ్.ఇ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలపై జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయానికి చెందిన ఎ పి ఎమ్ త్రివేణి మేడం ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం జీఎం డీఐసీ యాదగిరి సహకారంతో నిర్వహించబడింది అని, మొత్తం కార్యక్రమాన్ని ఇ డి సి మేనేజర్ ఎస్. శ్రీనివాస్, ఇ డి సి అసిస్టెంట్ మేనేజర్ ఏ.అక్షయ్ ఏర్పాటు చేశారు. ఔత్సాహిక వ్యవస్థాపకులు, ఎమ్ ఎస్ ఎమ్ ఇ భాగస్వాములు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐ పి ఆర్, వివిధ ఎమ్ ఎస్ ఎమ్ ఇ పథకాలపై అవగాహన పొందారు.

# రేగడిఘనాపూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



చేవెళ్ల,ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మండల పరిధి రేగడిఘనాపూర్‌లోని ఎస్సీ కాలనీలో హెచ్ఎండీఏ నిధులు రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ తిప్పని మాధవిరాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామంలో దశల వారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మండంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేశ్వరిరాములు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీలో పలువురుకి భాద్యతలు అప్పగింత



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20,(విజన్ ఆంధ్ర): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశానుసారం బిజెపి సంస్థగత నియామకంలో భాగంగా శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్లో పలువురిని నియమించారు. బీసీ మోర్చా అధ్యక్షులు గా నల్ల రవి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ముల్కల్ల కుమార్,ఉపాధ్యక్షులుగా నల్లపు రమేష్, ఉప్కమల్ల రాజేంద్రప్రసాద్, మహిళా మోర్చా అధ్యక్షులు భైరం లక్ష్మి, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అంకం సంగీత,కార్యదర్శులు అంకం మనోజ్,అక్కిరెడ్డి వెంకటేష్,కార్యదర్శి కుడిమెల తిరుపతి, బిసి మోర్చ అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండేల స్వాతి,ఉపాధ్యక్షురాలు కోటగిరి స్వాతి, సోషల్ మీడియా కన్వీనర్ జగ్గీత్ సింగ్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, రంగ శ్రీశైలం, కుర్రే చక్రవర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, కోడి రమేష్, రాచర్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యే భవిష్యత్తుకు బాటలు వేస్తుంది

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): విద్యే భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తన సొంత నిధులతో మహబూబ్‌నగర్ నగరంలోని బోయపల్లి వై టి సి బిల్డింగ్‌లో ప్రభుత్వ పాఠశాలల నుండి ఎంపిక చేసిన విద్యార్థులకు, పూర్తి రెసిడెన్షియల్ స్థాయిలో నిష్ణాతులైన అధ్యాపకుల బృందం చేత ఐఐఐటీ సీటు లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఉచిత శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. మహబూబ్‌నగర్ ఫస్ట్ మరియు వందేమాతరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు విద్యార్థులతో మాట్లాడి, ఐఐఐటీ కళాశాలలో సీటు సాధించడమే లక్ష్యంగా కష్టపడి చదివి పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా తమ ప్రతిభతో ఉన్నత స్థానాలు సాధించగలరని ఆయన ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్‌నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచులు అధికార బాధ్యతలపై అవగాహనతో బాధ్యతగా మెలగాలి

## - జిల్లా కలెక్టర్ విజయయేంద్ర బోయి





మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): సర్పంచ్ లు గ్రామ పంచాయతీ,విధులు అధికారాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా బండమీదిపల్లిలోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ శిశు సంక్షేమ కేంద్రంలో రాజాపూర్, బాలానగర్, నవాబ్‌పేట్ మండలాలకు చెందిన కొత్తగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల శిక్షణ కార్యక్రమం శుక్రవారం బండమీదిపల్లి దుర్గాబాయి మహిళాశిశు వికాస కేంద్రము లో ఏర్పాటుచేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ ల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సర్పంచులు ఈ శిక్షణ ద్వారా తమ అధికారాలు, బాధ్యతలపై పూర్తి అవగాహన పొందాలని సూచించారు. గ్రామాలలో తారతమ్యాలు, భేదాభావాలు లేకుండా ప్రజలందరినీ కలుపుకొని గ్రామాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ముందుగా కొత్తగా ఎన్నికైన సర్పంచులకు అభినందనలు తెలియజేసిన కలెక్టర్, శిక్షణ ఎలా సాగుతోందని, ఏయే అంశాలు నేర్చుకున్నారో అడిగి తెలుసుకున్నారు. "సర్పంచ్ అంటే ఏమిటి?" అని ప్రశ్నించగా, "గ్రామ పాలకుడు" అని సర్పంచులు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సర్పంచులు పంచాయతీరాజ్ చట్టాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రాజ్యాంగంలోని 73వ సవరణ ద్వారా 1993లో పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులోకి వచ్చిందని తెలిపారు. సర్పంచుల పదవీకాలం ఐదేళ్లు ఉంటుందని, నియమితంగా ఎన్నికలు నిర్వహించినప్పుడే గ్రామాలకు అభివృద్ధి నిధులు లభిస్తాయని చెప్పారు. సర్పంచులు గ్రామపంచాయతీ చట్టంలోని సెక్షన్ 32, సెక్షన్ 42 పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామసభ నిర్వహించడం తప్పనిసరి అని, సంవత్సరానికి కనీసం ఆరు గ్రామసభలు జరగాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు, దివ్యాంగులకు సంబంధించిన సమస్యలపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామసభలు నిర్వహించని పక్షంలో సర్పంచ్‌ను సస్పెండ్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి సర్పంచ్ చట్టాలపై అవగాహనతో గ్రామ ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. గ్రామం చిన్న పరిపాలనా యూనిట్ కావడంతో గ్రామపంచాయతీ ఎన్నికలు పార్టీ ఆధారంగా ఉండవని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ఆధారంగా విభజనలు జరిగితే గ్రామ ఐక్యత దెబ్బతిని, కొంతమంది వర్గాలు అభివృద్ధి నుంచి వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల అన్ని వర్గాల ప్రజలను సమానంగా తీసుకుని, ఎలాంటి భేదభావం లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, ఇందిరమ్మ ఇళ్ల వంటి మౌలిక సదుపాయాలను ముఖ్యంగా పేదలు, అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ కల్పించాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ ఆదాయం, వ్యయాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. గ్రామాభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, అత్యవసర అవసరాలకు మొదట ప్రాధాన్యత ఇచ్చి, మిగతా పనులను దశలవారీగా అమలు చేయాలని తెలిపారు. సెక్షన్ 42 ప్రకారం, గ్రామాల్లో ప్రబలే రోగాలు, మహమ్మారులు, భారీ వర్షాలు, వరదలు వంటి అత్యవసర పరిస్థితుల్లో సర్పంచ్‌లకు ప్రత్యేక అధికారాలు ఉంటాయని వివరించారు. ఆ అధికారాలను సమర్థవంతంగా వినియోగించి ప్రజలను రక్షించాలని సూచించారు. ప్రభుత్వం అందజేసిన పంచాయతీరాజ్ రూల్ బుక్ ను పూర్తిగా అధ్యయనం చేసి నియమాలు, నిబంధనలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. గ్రామాల్లో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. సమీప పాఠశాలలను సందర్శించి, ముఖ్యంగా పదో తరగతి విద్యార్థుల హాజరును పర్యవేక్షించాలని అన్నారు. తల్లిదండ్రులను చైతన్యపరచి పిల్లలను ప్రతిరోజూ పాఠశాలకు పంపేలా ప్రోత్సహించాలని సూచించారు. పదో తరగతిలో విఫలమైతే వారి భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. అలాగే రైతులు ప్రభుత్వ సబ్సిడీలు, ఆర్థిక సహాయం పొందేందుకు పీఎం-కిసాన్ పోర్టల్‌లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సర్పంచ్‌లను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డీపీవో నిఖిల, ఎంపీడీవోలు, సర్పంచులు పాల్గొన్నారు.

# సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య పరీక్షలు ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు సేవల లభ్యత వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు మరియు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ ( యు డి ఐ డి ) కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు . ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య విద్య ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు పరీక్షా పరికరాలు మరియు సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్ కుర్చీలు నీడ తాగునీరు మరుగుదొడ్లు ర్యాంపులు వీల్‌చెయిర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని అన్నారు . పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం వ్యక్తిగత వివరాలు వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది బలమైన ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ మార్కెటింగ్ విధానాలపై ఎం ఎస్ ఎం ఈ ,డి ఎఫ్ ఓ ఆధ్వర్యంలో శిక్షణ



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): డిజిటల్ మార్కెటింగ్ విధానాలపై ఎం ఎస్ ఎంఈ,డిఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో పి.వి.ఆర్ బ్యాంకెట్ హాల్ మెట్టుగూడ లో పీఎం విశ్వకర్మ లబ్ధిదారులకు మార్కెటింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో MSME`DFO (హైదరాబాద్) సమన్వయంతో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం "మార్కెటింగ్ విధానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ మార్కెటింగ్, ఫైనాన్షియల్ లిటరసీ (ఆర్థిక అక్షరాస్యత), ఈ-కామర్స్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ డెవలప్‌మెంట్ (ఉద్యమశీలత అభివృద్ధి) వంటి కీలక అంశాలపై లబ్ధిదారులకు సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్య అతిథుల MSME`DFO హైదరాబాద్ అసిస్టెంట్ డైరెక్టర్ నవీన్ కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం (DIC) జీఎం యాదయ్య, డి.ఐ.సి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, IPPB సీనియర్ మేనేజర్ సజ్జన్ గన్నరపు, జేఎస్ఎస్ (JSS) డైరెక్టర్ ఎన్. సుబ్బారెడ్డి, నిమ్స్మె (ni`msme) ఈడీసీ మేనేజర్ మహబూబ్ అలీ, మరియు ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ కె. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 50 మంది లబ్ధిదారులకు ~= కోడ్ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఇది డిజిటల్ చెల్లింపులను (UPI మరియు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ - IPPB) సులభతరం చేసి, వారి వ్యాపారాలను ఆధునీకీకరించడానికి దోహదపడుతుంది. ఈ అవగాహన కార్యక్రమంలో మొత్తం 80 మంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

## -మహబూబాబాద్ షీ టీం ఎస్పై సునంద




కురవి ఫిబ్రవరి 20,మేజర్ న్యూస్ (విజన్ ఆంధ్ర ): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మహబూబాబాద్ షీ టీం ఎస్పై సునంద అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు శుక్రవారం కురవి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ గుండ్రాతిమడుగు నందు షీ టీం భరోసా సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సునంద మాట్లాడారు. పోక్సో చట్టం పై, మహిళలపై, పిల్లలపై జరిగే నేరాలపై , అవగాహన కల్పించి వాటిని నివారించడంలో షీ టీమ్, ఏ హెచ్ టి యు ,భరోసా పాత్రని విద్యార్థులకు వివరించారు. మహిళల రక్షణ కొరకు షీ టీం బృందం నిరంతరం పనిచేస్తుందని అన్నారు. మహిళలపై, పిల్లలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించిన వాట్సాప్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వంటి సామజిక మధ్యమాలలో ఇబ్బందులకు గురిచేసిన చట్టప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. మహిళలని, పిల్లలని వేధింపులకు గురించేసిన షీ టీమ్ ని నిర్భయంగా సంప్రదించాలని కోరారు, బాధితుల వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. మహబూబాబాద్ షీ టీం నెంబర్ 8712656935కి,చైల్డ్ లేబర్స్, చైల్డ్ బెగ్గర్స్, మిస్సింగ్ చిల్డ్రన్, స్కూల్ డ్రాప్ ఔట్స్,1098 కి కాల్ చేయాలని సూచించారు. ఎవరైనా ఆన్లైన్ వేధింపులకు గురైతే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలని సూచించారు.కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం కె. జానయ్య, స్కూల్ అధ్యాపకులు షీ టీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, అరుణ పార్వతి రమేష్ ,ఏ హెచ్ టి యు యూనిట్ ఉమెన్ కానిస్టేబుల్ సుప్రజ,భరోసా సిబ్బంది జ్యోత్స్న, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 ( విజన్ ఆంధ్ర ) : డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, తదితర మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శుక్రవారం హంటర్ రోడ్డు న్యూశాయంపేట, హనుమకొండ అంబేద్కర్ నగర్ లలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్లాక్ లుగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కలెక్టర్ పరిశీలించి తాగునీరు, విద్యుత్, సీసీ రోడ్లు, నీటి సంపులు, వాటర్ ట్యాంకులు, డ్రైనేజీలు, తదితర మౌలిక సదుపాయాలను కలెక్టర్ పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యూ శాయంపేటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి వాటర్ సప్లై, ట్యాంకులు ఉన్నాయా అని, ట్రయల్ రన్ చేశారా అని అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ అంబేద్కర్ నగర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిల్డింగ్ పై ఉన్న వాటర్ ట్యాంక్ ను కలెక్టర్ పరిశీలించి నీటి సమస్యను వారిని అడిగి తెలుసుకున్నారు. వాటర్ ట్యాంకు సంబంధించిన పైప్ లైన్ కు ఆన్ ఆఫ్ పెట్టించాలని ఇండ్లవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారులను సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీలను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించి ఇండ్ల నివాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు సంబంధించి మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇళ్ళ సముదాయంలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ పీడీ సిద్ధార్థ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, జిడబ్ల్యూఎంసి కాజీపేట డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వెన్నెముక శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

## అత్యాధునిక పద్ధతులతో వైకల్య సవరణ

## సోమాజిగూడ యశోద స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ




కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): వెన్నెముక సమస్యలు, వైకల్యాల సవరణలో అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ సాంకేతికతతో విప్లమాత్మక మార్పులు వస్తున్నాయని ప్రముఖ సోమాజిగూడ యశోద స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ తెలిపారు. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన ఆయన, సింగపూర్‌లోని ఎన్ యూహెచ్ఎస్ వంటి అంతర్జాతీయ సంస్థల్లో శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. స్కోలియోసిస్ (వెన్నెముక వంకర) వంటి సంక్లిష్ట సమస్యలకు భారతదేశంలో అతికొద్ది మంది మాత్రమే చేసే వెర్టిబ్రల్ బాడీ టెదరింగ్ (వీబీటీ), యాంటీరియర్ స్కోలియోసిస్ కరెక్షన్ ( ఏఎస్ సీ) వంటి శస్త్రచికిత్సలను తాము విజయవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. 3ఐ ఇమేజింగ్, ఏఐ , ఆధారిత ప్లానింగ్ ద్వారా వెన్నెముక సహజ కదలికలు దెబ్బతినకుండా 70 శాతానికి పైగా వంకరను సరిచేయవచ్చని తెలిపారు.

తక్కువ కోత.. త్వరితగతిన కోలుకునే అవకాశం...

యూనిపోర్టల్ ఎండోస్కోపిక్ సిస్టమ్స్ ద్వారా వేలిముద్ర పరిమాణంలో ఉండే చిన్న కోతతోనే డిస్క్ సమస్యలు, నరాలు నొక్కబడటం వంటి వ్యాధులకు చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఈ పద్ధతిలో రక్తస్రావం 90 శాతం వరకు తగ్గుతుందని, ఇన్ఫెక్షన్ల భయం ఉండదని పేర్కొన్నారు. దీనివల్ల రోగులు శస్త్రచికిత్స జరిగిన రోజే డిశ్చార్జి అయ్యి, కొద్ది వారాల్లోనే సాధారణ పనుల్లో చేరవచ్చని వివరించారు. గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం వెన్నెముక కణితులు , తీవ్ర గాయాలకు న్యూరో మానిటరింగ్ పద్ధతిలో అత్యంత భద్రంగా సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. రోగుల జీవన నాణ్యతను పెంచడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధులు సింహరాజు శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు

# 42% శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాలి

## కరీంనగర్ కలెక్టరేట్ ముట్టడి చేసిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా శనివారం కరీంనగర్‌లో బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం చేపట్టగా, కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కూడా భారీగా బీసీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆది మల్లేశం పటేల్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా అమలుపై స్పష్టమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇది బీసీ సమాజంపై జరిగిన రాజకీయ మోసమని ఆరోపించారు. గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చి, అమలు చేయకుండానే ఎన్నికలు నిర్వహించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. ఇప్పుడు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను కూడా 42 శాతం రిజర్వేషన్ లేకుండానే నిర్వహించేందుకు ప్రయత్నించడం బీసీ సమాజాన్ని రాజకీయంగా దెబ్బతీయడమేనని మండిపడ్డారు. తెలంగాణ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకుండా ఎన్నికలు నిర్వహించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కడమేనని నాయకులు పేర్కొన్నారు. బీసీలను ఓటు బ్యాంక్‌గా మాత్రమే చూసే రాజకీయాన్ని ఇకపై సహించమని 42 శాతం రిజర్వేషన్ మా హక్కుఅని స్పష్టం చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను చట్టబద్ధంగా అమలు చేసి, ఆ తరువాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పయ్యావుల మహేష్, లింగంపల్లి శ్రీనివాస్, ఉమామహేశ్వర్, గున్నాల కన్నంబా, నల్లగొని శ్రీనివాస్, బెల్లం నరేందర్, మహమ్మద్ అంజాద్, నరాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ): నారాయణ పేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎర్ర గుట్ట వద్ద ఏర్పాటు చేసిన సేవలాల్ మహరాజ్ జయంతి వేడుకలలో భాగంగా సేవాలాల్ మహారాజ్ చిత్ర పటానికి స్థానిక ఆర్డీవో రామచందర్ నాయక్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామచందర్ మాట్లాడుతూ.. సేవాలాల్ చూపించిన మార్గంలోనే అందరూ నడవాలన్నారు. బంజారా ప్రజలకు సేవాలాల్ చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. గిరిజన తండాలలో నివసించే ప్రతీ కుటుంబం తమ పిల్లలను చదివించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ/ ప్రత్యేక అధికారి అబ్దుల్ ఖలీల్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, నియోజక వర్గంలోని గిరిజన తండాల సర్పంచులు, సేవాలాల్ మహారాజ్ జిల్లా సంఘం సభ్యులు, గిరిజన సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20,(విజన్ ఆంధ్ర): జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో చేపట్టిన మార్చురీ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం పట్టణంలోని సాయికుంటలో చేపట్టిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్



ముధోల్:ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సీఐ రవీందర్ నాయక్ అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని కోలి గల్లి లో వేకువజామున శుక్రవారం పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 100 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గంజాయి, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినట్లయితే వెంటనే 100కు డయల్ చేయాలని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వాహ నాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువుల పై దృష్టి పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాసర గోదావరి నదిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



నిర్మల్ జిల్లా బాసర ఫిబ్రవరి 20: నిర్మల్ జిల్లా బాసర మండలం గోదావరి నదిలో గుర్తుతెలియని మహిళ వివాహిత మృతదేహం లభ్యమైనట్టు తెలియజేశారు. సదరు మహిళ వయసు సుమారు 25 నుండి 35 సంవత్సరాల వయసు గలదని ఇట్టి మృతి దేహాన్ని ఎవరైనా గుర్తించినచో వెంటనే నవీపేట్ ఎస్సై నంబర్‌కు 8712659845 లేదా నవీపేట్ పిఎస్ నంబర్, 8712 659729 కు సంప్రదించాలని నవీపేట్ పిఎస్ ఎస్ హెచ్ ఓ తెలిపారు

# శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

## మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోతన్న యాదవ్



ముధోల్ :ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన శనగ పంట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోతన్న యాదవ్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తూ ఆదుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అయితే రైతులు కష్టపడి పండించిన శనగ పంటకు దళారుల బెడద నివారించడానికి ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే సౌకర్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం క్వింటాలుకు ప్రైవేటు వ్యాపారస్తులు రూ 5200 వరకు చెల్లిస్తున్నారని అన్నారు. దీంతో రైతులకు ప్రస్తుతం శనిగ కోత తో పాటు నూర్పిడికి ఎకరానికి దాదాపు 5 నుండి 6000 వరకు ఖర్చు అవుతుందని వెల్లడించారు. ఎకరానికి ఏడు నుండి ఎనిమిది క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అన్నారు. అయితే ప్రైవేట్ వ్యాపారస్తులు నిబంధనలను తుంగలో తొక్కి క్వింటాలుకు ప్రభుత్వం చెల్లించే ధర కంటే తక్కువగా ధరను చెల్లిస్తూ క్వింటాలుకు రెండు నుండి మూడు కిలోలు తరుగు రూపంలో తీయడంతో రైతులకు నష్టం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు దళారుల బెడద నుండి రక్షించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

# ఆర్థిక స్థితి బలోపేతం దిశగా స్వయం ఉపాధి కల్పించేందుకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20,(విజన్ ఆంధ్ర): జిల్లాలోని మైనారిటీ నిరుద్యోగ యువకులు, ముస్లిం తర్కా కాషా రాయి శిల్పులకు ఆర్థిక స్థితి బలోపేతం చేసే దిశగా తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ పథకాల క్రింద దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఎకనామిక్ సపోర్ట్ స్కీం క్రింద ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిందని, ఇందులో భాగంగా ఎంపికైన అర్హత గల నిరుద్యోగ యువకులకు 1 లక్ష 50 వేల రూపాయల విలువ గల ఈ- స్కూటర్ అందించడం జరుగుతుందని, ఇందులో 80 శాతం అనగా 1 లక్షా 20 వేల రూపాయలు కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని, అభ్యర్థి 20 శాతం అనగా 30 వేల రూపాయలు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. అభ్యర్థి మైనారిటీ వర్గానికి చెంది కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు కలిగి ఉండాలని, అభ్యర్థి వయసు 21 నుండి 40 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ఆర్ టి ఎ ద్వారా జారీ చేసిన చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, ఉబెర్/ రాపిడో/ఓలా వంటి సర్వీస్ ప్రొవైడర్లతో పని చేస్తానని స్వీయ ప్రకటన, గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల వార్షిక ఆదాయం 1 లక్ష 50వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, గత 5 సంవత్సరాలలో కార్పొరేషన్ పథకాల ప్రయోజనం పొందలేదని స్వీయ ప్రకటన ఇవ్వాలని, డ్రైవింగ్ లైసెన్స్ పై ఎలాంటి కేసులు ఉండకూడదని, ఈ -స్కూటర్ కార్పొరేషన్ హైపోతికేషన్ లో ఉంటుందని తెలిపారు.

అర్హత గల అభ్యర్థులు మార్చ్ 1వ తేదీలోగా ఆన్లైన్ లో https://tsobmms.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ముస్లిం తర్కా కాషా రాయి శిల్పులకు 60 వేల రూపాయల విలువ గల ఉచిత టూల్ కిట్, జనరేటర్ లను 100 శాతం రాయితీతో అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ముస్లిం తర్కా కాషా వర్గానికి చెందిన వారై, ఆధార్, రేషన్ కార్డు కలిగి ఉండాలని, 21 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలని (ఓటర్/ఆధార్/రేషన్ కార్డు ద్వారా ధృవీకరణ), కమ్యూనిటీ అసోసియేషన్ జారీ చేసిన కమ్యూనిటీ సర్టిఫికెట్, గత 5 సంవత్సరాలలో కార్పొరేషన్ పథకాల ప్రయోజనం పొందలేదని స్వీయ ప్రకటన ఇవ్వాలని తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తు అనంతరం సంబంధిత పత్రాలు జతపరిచి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి/ మున్సిపల్ కార్యాలయంలో నిర్ణీత గడువులోగా సమర్పించాలని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని గది నం.205 లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చని, అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

బీబీనగర్ ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర) : యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం, రహీంఖాన్ గూడ (అన్నవరం) గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి అలిమేల్ మంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు తెల్లవారుజామున నుండి స్వామివారు దివ్య విమాన రథోత్సవం ఊరేగింపుగా ద్వారా భక్తులందరికీ దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి విచ్చేసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు అనంతరం ఆలయ కమిటీ చైర్మన్, గ్రామ సర్పంచ్, మరియు ఉత్సావ కమిటీ సభ్యులందరూ కలిసి మాజీ ఎమ్మెల్యే మండల నాయకులను శాలువా సత్కారాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, బీబీనగర్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి, బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శి రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొలను లావణ్య దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకురాలు గాదే కవిత, బీబీనగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్, బీబీనగర్ మండల సర్పంచుల పోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్, బిఆర్ఎస్ బీబీనగర్ మండల మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్, గ్రామ సర్పంచ్ నవ శృతి అరవింద్, ఆలయ కమిటీ చైర్మన్ పంజాల విజయకుమార్ గౌడ్,గ్రామ ఉపసర్పంచ్ మంచాల ప్రభాకర్, వార్డు సభ్యులు మంచాల రేణుక, కడమంచి నిర్మల, పడమటి సోమారం సర్పంచ్ బద్దం అంజయ్య, పడమటి సోమారం ఉప సర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, రహీంఖాన్ గూడ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల రామారావు గౌడ్, రహీంఖాన్ గూడ మాజీ సర్పంచ్ గన్నెబోయిన సత్యనారాయణ గౌడ్, బీబీనగర్ 06 వార్డు



సభ్యులు దేవరప్పుల పృధ్విరాజ్, ఉత్సవ కమిటీ సభ్యులు నోముల రాంరెడ్డి, పంజాల బాలరాజు గౌడ్, మంచాల కుమార్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, మంచాల నరహరి, మండల నాయకులు గుదే శ్రీశైలం, కొంతం విజయ భాస్కర్ గౌడ్, కనక బోయిన గోపాల్, సురకంటి సుధాకర్ రెడ్డి, కనక బోయిన రాజ మల్లేష్, జక్కి నాగేష్, దొంత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి , బద్దం బిక్షపతి, ఆల్వా లింగారెడ్డి, వాకిటి బసవ రెడ్డి, పరంకుశం, ఎండి ఉస్మాన్, రాగి జగదీష్, ఎర్రబోతు ఆంజనేయులు,గ్రామ నాయకులు, పంజాల భుజంగరావు గౌడ్, ఆల్వాల కాటమయ్య గౌడ్, దండబోయిన స్వామి యాదవ్, గడ్డం రవి,బి. ధనరాజ్ ,తుమ్మేటి బాలకృష్ణ యాదవ్, మంచాల సోమయ్య, మంచాల రమేష్, కడమంచి నరసింహ, పబ్బాల బాలరాజ్, తూర్పాటి నరసింహా, ఊబిది భాస్కర్, మారబోయినభాను, మంచాలప్రవీణ్, గడ్డంలింగాద్రి భక్తులు, పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి బండి సంజయ్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి


## విద్యార్థుల పరీక్షలకు ఆటంకం కలుగకుండా ఎన్నికలు నిర్వహించాలి

## ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): కరీంనగర్ నగరంలోని డంపింగ్ యార్డ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఏఐఎఫ్‌బి రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యాలంలో రాష్ట్ర కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండారి శేఖర్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్‌ను తరలిస్తామని, అభివృద్ధి పనుల కోసం రూ. 20 కోట్లు నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిన బండి సంజయ్ వెంటనే ఆ నిధులను మంజూరు చేయాలని ఆయన కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన మేయర్, డిప్యూటీ మేయర్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. నగర ప్రజలు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని డంపింగ్ యార్డ్‌ను నగర పరిధి బయటకు తరలించే చర్యలు తక్షణమే చేపట్టాలని కోరారు. ఆర్ ఓబీ నిర్మాణం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసేందుకు కృషి చేయాలనీ బండి సంజయ్ ని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ముఖ్య పాత్ర పోషించిందని, గణనీయమైన ఓట్లు సాధించిందని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తమ పార్టీ 15 మంది అభ్యర్థులను గెలిపించిందని వెల్లడించారు. ప్రజాభిప్రాయాన్ని పక్కనపెట్టి అభ్యర్థులను పార్టీలు గురించేస్తున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండారాష్ట్ర ప్రభుత్వం పరిషత్ ఎన్నికలను నిర్వహించాలని సూచించారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ నాయకులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 15 అభ్యర్థులను గెలిపించారని, అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ




కురవి పిబ్రవరి 20,మేజర్ న్యూస్ (విజన్ ఆంధ్ర ): కురవి మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ (బాలికల) పాఠశాల ను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, స్టడీ అవర్ లో జరుగుతున్న కంప్యూటర్, తరగతులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం కోసం ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ పెంచాలని తెలిపారు. నాణ్యమైన డైట్ మెనూ అందించాలని, పిల్లలు ఆరోగ్యంగా ఉంటే స్టడీ లో దృష్టి పెడతారని అందుకు ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రత్యేక అధికారులు వారి వారి మండలాలలో ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీ చేసి ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం వార్డెన్, ప్రిన్సిపల్ లకు తగిన సూచనలు జారీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లలకు షెడ్యూలు ప్రకారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, తరగతి గదులు, వంట గది, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. పిల్లలకు నూతన డిజిటల్ తరగతులు అర్థమయ్యే విధంగా బోధించాలని తెలిపారు, తాజా స్వచ్ఛమైన ఆహార పదార్థాలను కూరగాయలను పంటలకు ఉపయోగించాలని, వంట సిద్ధం చేసిన తర్వాత కచ్చితంగా ఉపాధ్యాయులు రుచి చూసి పిల్లలకు అందించాలని అన్నారు. పిల్లలకు అందించే భోజన విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. కార్యక్రమం లో ప్రిన్సిపల్, వార్డెన్లు సిబ్బంది పాల్గొన్నారు.

# తన ప్రమేయం లేకుండా తప్పుడు వార్త ప్రచురించారు

## కాశి నాయన దేవస్థానం పూజారి

కాశినాయన, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర)తన ప్రమేయం లేకుండా సాక్షి దినపత్రికలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను విమర్శించే విధంగా వార్తను ప్రచురించడం సరికాదని కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్ర ఆలయ ప్రధాన అర్చకులు జీరయ్య స్వామి అన్నారు. దేవస్థానం కూల్చివేసిన కట్టడాలను సొంత డబ్బులతో నిర్మిస్తానని లోకేష్ హామీ ఇచ్చారని నాతో ఫోన్లో మాట్లాడి నెల రోజుల్లో తిరిగి నిర్మాణాలను చేపడతామని చెప్పారనారు ఏడాది అవుతున్నా ఇంత వరకు అనుమతులు రాలేదని సాక్షి దినపత్రికకు నేను చెప్పకపోయినా చెప్పినట్లు తప్పుడు ప్రచారంచేసి పత్రికలో వార్త రాయడం తగదన్నారు. కూల్చివేతలు జరుగుతున్న సమయంలో స్వయంగా రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ తనతో ఫోన్లో మాట్లాడి క్షమాపణ చెప్పడంతో పాటు తన సొంత నిధులతో కూల్చివేసిన భవనాలను నిర్మిస్తానని హామీ ఇచ్చాడని ఆయన అన్నారు. చెప్పిన విధంగానే కూల్చివేతకు గురైన మరుగుదొడ్లను మరియు కలనిలాల భవనాలను నిర్మించాడన్నారు. బస్సు సౌకర్యం నిలిపివేశారు అని చెప్పడంతో వెంటనే జ్యోతి క్షేత్రానికి పోరుమామిళ్ల నుండి బస్సు తిరిగేలా ఏర్పాటు చేశాడన్నారు. జ్యోతి క్షేత్రానికి విద్యుత్ తొలగించకుండా ఆదేశాలు ఇచ్చారన్నారు. ఇటీవల జరిగిన జ్యోతి క్షేత్ర ఆరాధన మహోత్సవాలు ప్రభుత్వ సహకారంతో అంగరంగ వైభవంగా జరిగిందన్నారు. చేతనైతే జ్యోతి క్షేత్ర అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరించాలి తప్ప ఇలా అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఆయన అన్నారు. సాక్షి దినపత్రికలో వచ్చినవి కల్పితాలు తప్ప వాస్తవాలు కావని ఆయన అన్నారు. నా అనుమతి లేకుండా ఫోటో వేసి తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు అంచెలంచెలుగా జ్యోతి క్షేత్రం అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు.

# రైతు భరోసా పై ప్రకటన చేయాలి



నారాయణపేట మహబూబ్ నగర్ ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా సంబంధిత మంత్రులు యాసంగి రైతు భరోసా ఇస్తారా లేదా స్పష్టం చేయాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కూడా ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేయడం చూస్తూ ఉంటే ఈ సారి కూడా యాసంగి సీజన్ రైతు భరోసా ఎగ్గొట్టేటట్లు ఉందని అనుమానం వ్యక్తం చేశారు. యాసంగి సీజన్ ప్రారంభం అయి రెండు నెలలు పూర్తి అయిన కూడా రైతు భరోసా డబ్బులు ఇవ్వనందుకు రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ద్వారా డబ్బులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్నారని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఖరీఫ్,యాసంగి తో సంబంధం లేకుండా పంటలు సాగు చేసే భూములకు సంవత్సరానికి 12 వేల రైతు భరోసాను సరి అయిన సమయంలో రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల ఆధార్ నెంబర్ ను బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేయాలి

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20,(విజన్ ఆంధ్ర): జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ పథకం కింద విద్యార్థుల బ్యాంకు ఖాతాల ఆధార్ సీడింగ్, డి బి టి యాక్టివేషన్ త్వరితగతిన చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు తమ కళాశాలల విద్యార్థుల బ్యాంకు ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేయాలని, సంబంధిత బ్యాంక్/ www npci.org.in ద్వారా డి బి టి కోసం ఫ్లాగ్ చేయడం తప్పనిసరి అని తెలిపారు. జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్, డిగ్రీ, పి జి, ఇంజనీరింగ్ (ప్రొఫెషనల్, నాన్ (ప్రొఫెషనల్) ఇతర కళాశాలల ప్రిన్సిపాళ్ళు తమ కళాశాలలోని బిసి, ఈ బి సి విద్యార్థులకు డి బి పి యాక్టివేషన్ కొరకు ఆధార్ నంబర్ ను వారి బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేయాలని తెలిపారు. తమ కళాశాలల నోటీస్ బోర్డ్ లో దశలవారీగా మార్గదర్శకాలు ప్రదర్శించడం ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని, 2025- 26 విద్యా సంవత్సరానికి సి ఎస్ ఎస్ బడ్జెట్ క్రింద బి సి, ఈ బి సి పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ మంజూరు, పంపిణీకి ఈ చర్య అత్యవసరమని తెలిపారు.

# రబింద్రా హై స్కూల్ ను సందర్శించిన యంగ్ సైంటిస్ట్ అవార్డు గ్రహీత



ముధోల్, ఫిబ్రవరి20 (విజన్ ఆంధ్ర): ముధోల్ మండల కేంద్రంలోని రబింద్ర హై స్కూల్‌ను యంగ్ సైంటిస్ట్ అవార్డు గ్రహీత డాక్టర్ సాహెబ్ రావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సాయినాథ్ ఉపాధ్యాయులు ఆయనకు స్వాగతం పలికారు. తరువాత పదవ తరగతి విద్యార్థులతో సమావేశమై సైన్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులు ప్రతి విషయాన్ని పరిశీలనాత్మకంగా ఆలోచించాలని సూచించారు. దేశ అభివృద్ధికి యువత ముఖ్య పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని వాటి సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు, ఆలోచనలు చేయాలని, ప్రశ్నించే స్వభావం పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో వృద్ధుడి హత్య కలకలం



చేవెళ్ల,ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల పట్టణంలో వృద్ధుడిని దారుణంగా హత్య చేసి చెరువులో పడవేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కందవాడ గ్రామానికి చెందిన కరుణాకర్ అలియాస్ కర్ణయ్య (60) అనే వ్యక్తి మృతదేహం శుక్రవారం చేవెళ్లలోని పుష్కరిణి (గుండం)లో కనిపించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెత్త సేకరించే వ్యక్తిగా (ర్యాగ్ పికర్‌గా) జీవనం సాగిస్తున్న కర్ణయ్యపై గుర్తుతెలియని వ్యక్తులు కర్రతో దాడి చేసి అనంతరం చెరువులో పడవేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహంపై గాయాల ఆనవాళ్లు కనిపించడంతో హత్య కోణంలో కేసును నమోదు చేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఏసీపీ, ఎస్‌హెచ్‌ఓ, డీఐలతో పాటు క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీటీవీ కెమెరాల దృశ్యాలను సేకరించి నిందితులను గుర్తించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పోలీసులు వెల్లడించారు.

## కోరుట్ల శివారులో వ్యవసాయ బావిలో మృతదేహం లభ్యం..




జగిత్యాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20 (విజన్ ఆంధ్ర): జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామం కు చెందిన గుండంపల్లి శంకర్ తండ్రి గంగరాజు వయసు 42 సంవత్సరములు, కులం ఎస్సీ మాల అనునతను గత ఒక సంవత్సరం నుండి మద్యానికి బానిసైనాడని తేదీ 13 ఫిబ్రవరి2026 రోజున ఉదయం అందాజ 6 గంటలకు మెట్ పల్లి లోని తన అత్తగారి ఇంటి నుండి కట్లకుంట గ్రామానికి వెళ్తున్నానని ఇంట్లో వారికి చెప్పి బయటకు అతను కట్లకుంట గ్రామానికి చేరుకోకపోవడంతో అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులు ఇండ్లలో ఎంత వెతికిన తన ఆచూకీ లభించలేదని నిన్న రాత్రి కోరుట్ల పట్టణ శివారులోని డి ఫార్టీ కెనాల్ సమీపంలో గల వ్యవసాయ బావిలో ఒక వ్యక్తి మృతదేహం లభించగా మృతుడి బంధువులకు సమాచారం అందించగా వారు వచ్చి చూసి మృతుడు గుండంపల్లి శంకర్ అని అతని బంధువులు గుర్తించి మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు కోరుట్ల పోలీసులు తెలిపారు.

# పారిశుధ్యంపై పట్టింపేది..?

## 20వ డివిజన్ లో పడకేసిన పారిశుధ్యం ఇబ్బందులు పడుతున్న కాలనీ వాసులు

కరీంనగర్ కొత్తపల్లి 20, (విజన్ ఆంధ్ర) : కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. 20వ డివిజన్ రేకుర్తి సింహాద్రి కాలనిలో గత కొంత కాలంగా డ్రైనేజీలు, చెత్త కుప్పలు శుభ్రం చేయక చెత్త చెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతూ పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది. దింతో దోమల బెడద ఎక్కువై కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు కారణం మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ దుస్థితి నెలకొందని పలువురు ఆరోపిస్తున్నారు. రోజుల తరబడి చెత్త కుప్పలు కుళ్ళిపోవడంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు డివిజన్ లో పందులు బెడదా నెలకొంది. పందులు ఇటీవల కాలంలో పదుల సంఖ్యలో మృతి చెందడం, మున్సిపల్ సిబ్బంది అందుబాటులో లేక అవి రెండు మూడు రోజులు పాటు కుళ్ళిపోవడం వంటి సమస్యలు డివిజన్ ప్రజలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. దింతోపాటు ఇళ్ళ మధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో చెత్త పేరుపోయి డంపు యార్డులను తలపిస్తున్నాయి. సకాలంలో మున్సిపల్ చెత్త బండి రాకపోవడమే దీనికి ప్రధాన కారణమని పలువురు తెలుపుతున్నారు. అంతే కాకుండా సకాలంలో మురికి కాలువల లో పేరుకుపోయిన చెత్తను తొలగించక పోవడంతో మురికి కాలువలలో నీరు నిలువ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి.



తద్వార ఇండ్లలో దోమలు చేరి మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. అందుబాటులో ఉండే మున్సిపల్ జవాన్ ఫోన్ కూడా కలవడం లేదని, ఆఫీస్ కీ వెళ్లి సమస్య చెప్పిన సిబ్బంది లేరనె సాకు చెబుతూ దాటివేస్తున్నాడని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారిస్తున్నామని అధికార యంత్రాంగం చెబుతున్నా సమీక్షలకు, సమావేశాలకే పరిమితమవుతుంది. క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులు గమనించక పోవడం, కార్యాచరణ అమలు చేయకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే అన్న రీతిలో ఉంది. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుని, డివిజన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## నాణ్యతపై మిర్చి రైతులకు అవగాహన కల్పించాలి మార్కెటింగ్ శాఖ అధికారులకు కలెక్టర్ సత్యశారద సూచన ఏనుమాముల మార్కెట్ ను సందర్శించిన కలెక్టర్



వరంగల్ జిల్లా ప్రతినిధి.ఫిబ్రవరి20(విజన్ ఆంధ్ర); మిర్చి నాణ్యత ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి అన్నారు. శుక్రవారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. మిర్చి యార్డును పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. మిర్చి దిగుబడి అంచనాలు, ధరల లభ్యత, ఇతరత్రా అంశాలపై ఆరా తీశారు. అనంతరం మార్కెట్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ ప్రెసిడెంట్ రవీంద్రరెడ్డి, వేద ప్రకాష్, వెల్ది సాంబయ్య, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశంతో సమావేశమయ్యారు. ప్రస్తుతం మార్కెట్లో మంచి ధరలు నమోదవుతున్నప్పటికీ, తేమతో కూడిన మిర్చి తీసుకురావడం వల్ల రంగు మారి నాణ్యత తగ్గుతోందని పేర్కొన్నారు. దీంతో ఇతర రాష్ట్రాలు, విదేశీ వ్యాపారులు కొనుగోలుకు నిరాసక్తత చూపుతున్నారని తెలిపారు. రైతులు సరైన ధర కోల్పోకుండా నాణ్యతపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మిర్చి సంచుల బరువు 49 కిలోలకు మించకుండా తీసుకురావాలని, అలా చేస్తే ఎగుమతి, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు లభిస్తాయని వివరించారు. గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

రైతులకు సూచనలు: మార్కెట్కు సరుకు తరలించే ముందు ఇతర మార్కెట్లలో ధరలు తెలుసుకోవాలి. తేమ, చెత్త లేకుండా శుభ్రంగా ఆరబెట్టిన మిర్చినే అమ్మకానికి తీసుకురావాలి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ శారద పేర్కొన్నారు.

## యువతలోని సామర్థ్యాన్ని వెలికితీసే సాధనం క్రీడలే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర ): "యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసే మహత్తర సాధనం క్రీడలే" అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా మైదానంలోని ఇండోర్ స్టేడియంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో 2వ ఎడిషన్ రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025 పోటీలు (బాక్సింగ్ & నెట్‌బాల్) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి, క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, క్రీడలు కేవలం శారీరక దృఢత్వానికే పరిమితం కాకుండా, మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమయపాలన, సహనశక్తి వంటి విలువలను పెంపొందించే సాధనమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి సీఎం కప్ 2025 పోటీలు యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికగా నిలుస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహబూబ్‌నగర్ జిల్లా పేరును గర్వంగా నిలబెట్టగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందుకే, ముఖ్యమంత్రి గారు స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడు కాబట్టి, యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, స్పోర్ట్స్ యునివర్సిటీని సైతం ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణా సౌకర్యాలు, ప్రోత్సాహక పథకాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.అంతేకాదు, క్రీడలు యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచి,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడతాయని అన్నారు. క్రీడా రంగంలో యువత మరింతగా ముందుకు రావాలని, గెలుపు, ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. భవిష్యత్తులో జిల్లా స్థాయిలో మరిన్ని జాతీయ స్థాయి పోటీలు నిర్వహించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ జి. మమత శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పోరేటర్లు ఉమర్ కొత్వాల్, సిబి శ్రీపూజి, టి.రమేష్ బాబు, నాయకులు సిజె బెనహర్, గోపాల్ యాదవ్ డివైఎస్ఓ శ్రీనివాస్, క్రీడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టే వారిపై కఠిన చర్యలు...

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...

**లావోస్ దేశంలో సైబర్ ఫ్రాడ్ ఉద్యోగాల పేరుతో యువతను అక్రమంగా తరలించి మోసాలకు పాల్పడిన 4 గురి అరెస్ట్, నాలుగు సెల్ ఫోన్లు, కీలక పత్రాలు స్వాధీనం...**

**పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకుని బలవంతంగా సైబర్ మోసాలు చేయించినట్టు వెలుగులోకి...**






విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మోసం చేసి లావోస్ దేశానికి అక్రమంగా తరలించిన గ్యాంగ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిస్తూ. పట్టుబడిన నిందితులు 1.ఇస్లావత్ విజయేందర్ ఏ ఆంధ్రూ, ఒబులుపూర్ తండా, మల్లాపూర్ మండలం, 2.మీసాల రాజశేఖర్, పెంబట్ల గ్రామం, సారంగాపూర్ మండలం, 3.దండుగుల కళ్యాణ్, రమేష్ ఒడ్డెర కాలనీ, రంగపేట గ్రామం, 4.శ్యామ్ రావు రాజశేఖర్, ధర్మపురి, 5.రాజు వైజాగ్, ప్రస్తుతం లావోస్‌లో ఉన్నాడని, నిందితుడు విజయేందర్ 2024 నవంబర్‌లో లావోస్ వెళ్లి అక్కడి సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్ లో చేరాడని, ప్రతి వ్యక్తిని లావోస్‌కు రప్పిస్తే ఒక్కొక్కరికి 13,000 యువాన్లు (సుమారు రూపాయలు 1.75 లక్షలు) కమిషన్ ఇస్తామని చెప్పడంతో జగిత్యాల, పరిసర ప్రాంతాల యువతను రిక్రూట్ చేయడం ప్రారంభించాడని, బ్యాంకాక్ కాల్ సెంటర్ ఉద్యోగం పేరుతో ఒక్కొక్కరి నుండి రూపాయలు 75,000 నుండి 1,05,000 వరకు వసూలు చేసి, ముందుగా టూరిస్టు వీసాపై థాయిలాండ్ (బ్యాంకాక్) కు రప్పించి, అక్కడి నుండి ఏజెంట్ల ద్వారా సరిహద్దు అక్రమంగా దాటి లావోస్ దేశంలోని గోల్డెన్ ట్రయాంగిల్ ప్రాంతానికి తరలించి అక్కడ చైనా కంపెనీల ఆధ్వర్యంలో నడుస్తున్న సైబర్ కాల్ సెంటర్లలో పని చేయమని బలవంతం చేసేవారని,అమెరికా ఇన్ఫ్లుయెన్సర్ల పేర్లతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి, ముఖ్యంగా యూ ఎస్ ఎ లో నివసిస్తున్న భారతీయులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ మోసాలు చేయించేవారని. పని చేయనని చెప్పిన వారికి పాస్‌పోర్టులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడే వారిని తెలిపారు. మోసపోయిన బాధితుని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని, నిందితుడు విజయేందర్‌పై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయగా, 17 ఫిబ్రవరి2026 న రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ హైదరాబాద్ లో అరెస్ట్ చేసి జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగిందని, విచారణలో మిగతా ముగ్గురు నిందితుల వివరాలు వెలుగులోకి రావడంతో వారిని కూడా అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 4 సెల్ ఫోన్లు, కీలక పత్రాలు, విదేశీ ప్రయాణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు.విదేశీ ఉద్యోగాలు, త్వరితగతిన వీసాలు కల్పిస్తామని చెప్పే అనుమానాస్పద ఏజెంట్లను నమ్మకూడదని, ఏ సంస్థ ద్వారా అయినా ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక వెబ్‌సైట్లు, ప్రభుత్వ గుర్తింపు వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని ఎస్పీ సూచించారు. మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఈ ప్రెస్ మీట్‌లో సైబర్ క్రైమ్ డీఎస్పి వెంకటరమణ, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐలు ఉమాసాగర్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

గద్వాల ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): భూభారతి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ ఆర్డివో స్థాయిలోనే 1370 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, సంబంధిత మండలాల రెవెన్యూ అధికారులు కూడా తమ పరిధిలోని భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. కుల, ఆదాయ, తదితర ధ్రువీకరణ పత్రాలతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను కూడా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ల్యాండ్స్ సర్వే విషయంలోనూ నిర్లక్ష్యం వహించకుండా లైసెన్స్ సర్వేయర్ల సహకారం కూడా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. భూ నిర్వాసితుల పునరావాస కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను కూడా సంబంధిత శాఖల అధికారుల సహకారంతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలి అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఎస్ఐ ఆర్ మ్యాపింగ్ లో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సంబంధిత సూపర్వైజర్స్, బిఎల్ వోల కు రెవిన్యూ అధికారులు సహకరించాలన్నారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలను తహసిల్దారులు తరచూ సందర్శిస్తూ తనిఖీలు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహించే అధికారులను ఉపేక్షించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ఏడి నూకరాజు, ఆయా మండలాల తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



## పిఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ లక్ష్యం దిశగా ముందుకెళ్తున్నాం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకాలను జిల్లాలో లక్ష్య సాధనదిశగా ముందుకెళ్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి సానుకూల ప్రజా దృక్పథం, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్, బిసి వెల్ఫేర్ హాస్టల్స్, ఎస్సి కార్పొరేషన్ రుణాల రికవరీ తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నేరుగా రాష్ట్ర సచివాలయంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరవ్వగా.స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పీఎం కుసుమ్, పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా జిల్లాలో చేపడుతున్న సోలార్ ప్రాజెక్టు పనులు లక్ష్యం మేరకు త్వరితగతిన పూర్తి చేయగలుగుతున్నామన్నామని సీఎస్ కు వివరించారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబంధిత అధికారులతో జేసీ డా.నిధి మీనా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు ప్రధానంగా సంక్షేమ వసతి గృహాల్లో వసతులు, పారదర్శకంగా పిజిఆర్ఎస్ అమలు, సజావుగా గ్యాస్ సరఫరా, నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఎస్సి కార్పోరేషన్ రుణాల రికవరీ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే.ఇంటర్మీడియట్, టెన్త్ క్లాస్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు లేకుండా సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ పంటల సాగుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాము టీజీ ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి



గద్వాల ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర): జిల్లాలోని రైతులు ఆయిల్ పామ్ పంట సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని, ఇందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు టీజీ ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లి వద్ద ఉన్న ఆయిల్ పామ్ మిల్లును జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ తో కలిసి జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలో సుమారు 7200 ఎకరాల విస్తీర్ణంలో 1751 మంది రైతులు ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్నారన్నారు. మన ఊరు, మన ఆయిల్ పామ్, మన భవిష్యత్తు నినాదంతో ఉద్యానవన, వ్యవసాయ శాఖల సహకారంతో జిల్లాలోని రైతులకు ఈ పంటపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు, విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తున్నమన్నారు. ప్రస్తుతం ఒక టన్ను ఆయిల్ పామ్ ఖరీదు రూ. 20,456 ఉందని, ఈ ధర భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం నాలుగు సంవత్సరాల తోటలలో నుండి ఎకరాకు నాలుగు నుంచి ఐదు టన్నుల పంట దిగుబడి వస్తున్నందున రైతులు మంచి ఆదాయాన్ని పొందే అవకాశం ఉందన్నారు. తెలంగాణ ఆయిల్ ఫెడ్ సంస్థ రైతుల నుంచి పామ్ పంటను దళారుల బెడద లేకుండా నేరుగా బీచుపల్లి ఫ్యాక్టరీలో తీసుకుని రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వెంకటాపురం స్టేజి దగ్గర, ధరూర్ లో పంటను నేరుగా సేకరించు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో బీచుపల్లి వద్ద రూ. 47 కోట్ల వ్యయంతో కొత్త ఆయిల్ పామ్ మిల్లు ఏర్పాటుకు అవసరమైన అనుమతులు ప్రభుత్వం నుంచి తీసుకోవడం జరిగిందని ఇందుకు సంబంధించిన సివిల్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ పంట వేసేందుకు అవసరమైన ఎరువులు, డ్రిప్, హార్వెస్టింగ్ పనిముట్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామని, రైతులకు అవగాహన కల్పించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ పర్యటనలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, ఆయిల్ ఫెడ్ అధికారి శివనాగిరెడ్డి, తదితరులున్నారు.

## జాబ్ మేళాలో పెద్ద ఎత్తున పాల్గొన్న నిరుద్యోగ యువతీ యువకులు

బద్వేలు, ఫిబ్రవరి 20 (విజన్ ఆంధ్ర) బద్వేలు పట్టణంలోని శ్రీ బిజివేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సి డాప్ మరియు జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డా,, కె వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా ఇలాంటి జాబ్ మేళాలు ప్రతినెల జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో జరుగుతుంటాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 16 సంస్థల అధికారుల హాజరయ్యారని నిరుద్యోగులు 225 మంది హాజరుకాగా అందులో 117 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఆయా సంస్థల్లో ఉద్యోగాలకు ఎన్నిక కాబడ్డారని ప్రిన్సిపల్ తెలిపారు



EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.